# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 1, సంచిక 7 | జూన్, 2021 | పుటలు 26


## ఈ సంచికలో...







02 సమాజ వార్తవాహిని

03, 04 కీర్తి కిరీటాలు

05 సంపాదకీయం

05 ముఖాముఖీ

06 - 08 ఆలంబన క్షేత్రం

09 - 17 సౌభ్రాతృత్వ పేజీలు
- 09 - ఒడిషా
- 10 - తెలంగాణ
- 11 - ఆంధ్ర ప్రదేశ్
- 12 - రాజాం
- 13 - ఎస్ కె యువత
- 14 - యువ సేన
- 15 - పశ్చిమ బెంగాల్
- 16 - ఛత్తీస్ గడ్
- 17 - కలం స్నేహితులు
- 18 - బిజినెస్ మాన్

19, 20 వివాహ వేదిక

21 ప్రతిభాస్థలి

22 - 24 భువన కరణం

25 మన సంపదలు

26 ఐక్యవేదిక విశేషాలు


## జై శిష్టకరణం... జై జై శిష్టకరణం



కలం చేతబట్టి
కరణీక వృత్తి చేతపట్టి
పొలం లెక్కచూడ పొల్లుపోక
ఆస్తిలేని వాడేగాని
వీడు ఊరికే మొనగాడు
ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రవచనాలు చెప్పేవారు
మన కరణాలు
ఘనం గా బ్రతికే మనం
తలవంచని ఆత్మాభిమానులం
ఎవడు వాడు ఎచటివాడు
కరణమన్న వాడు
పక్క రాష్ట్రముఖ్యమంత్రి మనవాడే!

ఒడిదొడుకులు ఎన్నున్నా!
ఒదిగిపోని మనిషి వీడు
కండకావరులు ఎదురైన
కొండలు డీ కొట్టే కలం పట్టి
న్యాయమెలిక పసిగట్టి
నిర్ణేతగా వెలిగు కిరణమే
మన కరణం
ఒక కరణం
వందల ఎకరాల భూస్వామికి సమానం
ఆత్మాబిమానం రక్తనాడులు
మనం సంఘీభావం ప్రకటిస్తే
వందమంది లక్షలమందితో సమానం

మన అహం పక్కనపెట్టిచూడు
తెలివి ని మన మాగాణి పై ఎక్కుపెట్టు
రామబాణం కన్న పదునైన
అస్త్రాలు అని తెలిసి మసలు
మసకబారిన కనులు కడుగు
వెలుగుబాట మనది
నిండుగ తెలుగు బాట మనది

*శిష్టకరణం కులాబిమానం తో*
*బలివాడ సత్యారావు.*

*సేకరణ—జె.వి.చంద్రబాబు*

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే. ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు పేజీ 14లో).

# సమాజ వార్తవాహిని

## కాయస్థ ఎన్సైక్లోపీడియా విడుదల - ఒక నివేదిక

చాలా గొప్ప రోజైనా చైత్ర పూర్ణిమ, చిత్రగుప్తుని పుట్టినరోజునాడు, కాయస్థ బృందం వారు కాయస్థ అనే పుస్తకం ఆవిష్కరణ చేశారు.

ఈ పుస్తకం రచయిత లైనటువంటి ఉదయ్ సహాయ్ జి మరియు పూనమ్ బాల గారికి ప్రత్యేక ధన్యవాదాలు.

ఈ పుస్తకంలో మనం మొదట చిత్రగుప్తుని విశిష్టత మరియు ఆయన దేవాలయాలు ఎక్కడెక్కడ ఉన్నాయో మరియు ఆయన మంత్రాలు కొన్ని తెలుసుకోవచ్చు, ఆ దేవాలయాలు కాంచీపురము, అయోధ్య, పాట్నా, ఉజ్జయిని లో ఉన్నాయి.మరియు మన కులంలోని తెగలు భారతదేశమంతటా మరియు ముఖ్యమైన లీడర్స్ అందరూ కూడా దేశవ్యాప్తంగా ఎలా ఉన్నారు మరియు మన సంస్కృతి సాంప్రదాయం మన పూర్వీకులు యొక్క చరిత్ర మొత్తం ఈ పుస్తకంలో చూడొచ్చు.

ముఖ్యంగా ఈ కార్యక్రమం కు సహకరించిన నేషనల్ ప్రెసిడెంట్ శ్రీ శుభోకాంత్ సహాయ్ జి, మరియు ఉదయ సహాయ్ జి కి ముఖ్యంగా ధన్యవాదాలు.

మన దక్షిణ భారతం నుంచి ముఖ్యంగా కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తున్న శ్రీ మేడవాకం ప్రభాకర్ గారికి ధన్యవాదాలు ఎందుకంటే ఈ ఆంధ్ర మరియు తెలంగాణ లో ఉన్న కరణం, శిష్టకరణం వారిని, తమిళనాడు కరునీగర్ వారిని, కర్ణాటక, కేరళ లో ఉన్న కరునీగా అనే వారిని అందరిని కాయస్త అనే సంఘం వైపు నడిపినందుకు.

మన సీనియర్ నేత, శిష్టకరణం సీనియర్ లీడర్ మరియు మంచి వక్త మరియు యువతకు ఉత్తేజం కలిగించే మన డి వి కృష్ణారావు గారు ఇంత పెద్ద వేదిక



మీద మాట్లాడటం మనకు గర్వకారణం కరణం మరియు శిష్టకరణం లీడర్ గా ఆయన మాట్లాడినందుకు ధన్యవాదాలు.

ఒక సమూహంగా ఏర్పడి ఆంధ్ర మరియు తెలంగాణ కాయస్థులు, కరణం, శిష్టకరణం సభ్యులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర మరియు తెలంగాణ కాయస్థ ప్రెసిడెంట్ శ్రీ బి ఆర్ ఎం పాత్రో గారికి, మరియు కాయస్థ టీం డి. అశోక్ కుమార్ గారికి, అక్కుమహంతి రాజా గారికి, డాక్టర్ ఉమేష్ గారికి, రమణన్ గారికి, నిరంజన్ బాబు గారికి, బి ఎస్ కే పట్నాయక్ గారికి, శ్రీమతి గొడబ








ప్రేమ కుమారి గారికి, శ్రీమతి సత్యలక్ష్మి గారికి, మొటూరి నారాయణ రావు గారికి ధన్యవాదాలు.

ఇట్లు
మీ
అవిలాల శ్రీదర్,
ఆంధ్ర &తెలంగాణ కాయస్థ యూత్ ప్రెసిడెంట్.

## ఓబిసిలను నిర్వచించడంలో రాష్ట్ర పాత్రపై ఉత్తర్వులను సమీక్షించాలని ఎస్.సి. కి కేంద్రం విజ్ఞప్తి



కేంద్ర ప్రభుత్వం గురువారం, తన మే 5 తీర్పును పునఃపరిశీలించాలని సుప్రీంకోర్టును కోరింది, ఈ తీర్పు, 2018 లో రాజ్యాంగ సవరణ తరువాత, రాష్ట్ర ప్రభుత్వాలకు వెనుకబడిన తరగతుల వారి స్వంత జాబితాలను రూపొందించే అధికారం లేదని స్పష్టం చేసింది.

రికార్డు నేపథ్యంలో దోషాలు స్పష్టంగా కనిపిస్తున్నందున తీర్పును తిరిగి పరిశీలించాల్సిన అవసరం ఉందని కేంద్రం తన రివ్యూ పిటిషన్ లో వాదించింది.

జి. కరుణానిధి
జనరల్ సెక్రటరీ, ఎఐఒబిసి ఫెడరేషన్
14.5.2021

https://www.hindustantimes.com/india-news/centre-asks-sc-to-review-order-on-state-s-role-in-defining-obcs-101620939385872.html

## ఈ కామర్స్ యాప్ ఆవిష్కరణ

విశాఖపట్నం కంచరపాలెం వాస్తవ్యులు, ఛీఫ్ ఇంజినీర్ (మెరైన్) గా ఉత్కృష్ట సేవలందించిన ప్రముఖ ఇంజనీర్ శ్రీ ధర్మరావు వి యన్ జగన్నాథ్ గారు RETOS అనే ఈ కామర్స్ యాప్ ను ప్రారంభించారు.

"రెటోస్" అంతర్జాలంలో ఒక బజారు లాంటిది. విశాఖపట్నంలోని వినియోగ దారులందరూ తమతమ అవసరాలకు, స్థానిక వ్యాపారస్తులనుండి ఆన్ లైన్ లో ఏ వస్తువైనా కొనవచ్చును. అదే రోజు డోర్ డెలివరి ఉంటుంది, పాన్ ఇండియా యాప్ లతో పోలిస్తే మంచి ధరలతో.

స్థానిక వ్యాపారులు తమ వ్యాపారాన్ని పెంపొందించడానికి ఈ వేదిక చాలా సహాయపడుతుంది, మరియు వినియోగ దారులకు ఇది విశాఖపట్నం నగరంలో తెలిసిన విక్రేతలు, ప్రసిద్ధ దుకాణాల నుండి నమ్మకమైన ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు సహాయ పడుతుంది. ఈ వేదిక యువ తారలు తమ కెరీర్ ను ప్రారంభించడానికి అవకాశాన్ని సృష్టిస్తుంది.




త్వరలో ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లోని ఇతర నగరాల్లో దీనిని ప్రారంభించ నున్నారు.

లేఖ తరపున శుభాకాంక్షలు

# కీర్తి కిరీటాలు

## మణిపాత్రునికి జాతీయ అవార్డు

ముద్దాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మణిపాత్రుని నాగేశ్వరరావు నేషనల్ మదర్స్ బ్లెస్ ఆవార్డు-2021కు ఎంపికయ్యారు.

అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య. శాంతి. ఫౌండేషన్ సంస్థ ఆన్‌లైన్ న చిత్రలేఖనం పోటీలు నిర్వహించింది. ఈ పోటీల్లో నాగేశ్వరరావు పాల్గొని ప్రతిభ చాటారు. మాతృభాషను అమ్మతో పోలుస్తూ ఆయన గీసిన చిత్రం జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికైంది.



## సంగీత దర్శకులు ఎన్.ఎస్.ప్రసు



శ్రీ నందిగాం శివ ప్రసాద్, వర్ధమాన సినీ సంగీత దర్శకుడు, ప్రస్తుతం అమృత-రామం అనే సినిమాకు N.S. PRASU అనే పేరుతో సంగీత దర్శకత్వం వహించారు. హైద-రాబాద్ శిష్టకరణ సంఘంలో చురుకుగా పాల్గొనే వ్యక్తి. ఆయనకు మనమందరం అభినందనలు తెలుపుదాం.

అతని పాటలు YouTube లో:
https://youtu.be/yYbP9Tc3zg8

అమృతారామం నుండి అతని కొత్త పాటలు:

https://youtu.be/rTITBpmpLmM




## చిత్తూరు జిల్లా భాజపా ఓబిసి ఉపాధ్యక్షుడిగా అవిలాల శ్రీధర్



అవిలాల గ్రామం,తిరుపతి రూరల్ మండలం లో నివాసముంటున్న అవిలాల శ్రీధర్ గారు చిత్తూరు జిల్లా భారతీయ జనతాపార్టీ ఓబిసి ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు అని చిత్తూరు జిల్లా భాజాపా ఓబిసి అధ్యక్షులు శ్రీ గురు గణేష్ గారు నిర్ధారించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అవిలాల శ్రీధర్ గారు మాట్లాడుతూ తనను గుర్తించి ఈ పదవి ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర, జిల్లా మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపుతూ జిల్లాలోని బీసీల తో పని చేస్తానని వారి అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

## పాలకొండ కో ఆప్షన్ మెంబర్ గా విజయ్ కుమార్ ఎన్నిక



శ్రీకాకుళం జిల్లా పాల కొండ నగర పంచాయితి కోఆప్షన్ సభ్యుడు గా ఎన్నికయిన మన శిష్ట కరణ యువ రాజకీయ నాయకులు శ్రీ కొండదాడి విజయ్ కుమార్ (చిట్టి నాన్నలు) గారికి అభినందనలు తెలియజేద్దాం..హృదయ పూర్వక అభినందనలు.

సమాజం పట్ల మరిన్ని సేవలను అందించడం కొరకు లేఖ టీమ్ నుంచి శుభాకాంక్షలు.

## పార్వతిపురం కౌన్సిలర్ గా ఎన్నికైన శ్రీ బెలగాం కరుణ

విజయనగరం జిల్లాలోని పార్వతీపురం మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా శ్రీమతి బెలగాం కరుణ ఎన్నికయ్యారు. ఒక సందేశంలో, మాజీ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, శిష్టప్రతిభ సంపాదకులు, మరియు అఖిల భారత శిష్టకరణం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ డి. సత్యమూర్తి ఆమెను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## "సాహితి" మూర్తికి పలు ప్రశంసలు



సామాజిక సేవతోపాటు సాహిత్య సేవలో ముందు వరుసలో ఉన్న విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన పక్కిరవిశేఖర్ సత్యనారాయణ మూర్తి . అతను ఈ మధ్య పలు ప్రశంసలు అందుకున్నారు.

**“సాహితీసేవ భూషణ“**

తెలుగుభారతి వ్యవస్థాపకులు ప్రముఖ కవి రచయిత హాస్యకవి వికటకవి సహస్ర కవి అయిన మూర్తికి సోమ వారంనాడు మునియెటి రచయితల సంఘం పెనుగంచిప్రోలు వారు సాహితీ సేవారంగంలో చేసిన కృషికిగాను సాహితీసేవ భూషణ బిరుదును ప్రదానం చేశారు. ఈ బిరుదును ఆన్లైన్ ద్వారా పంపించడం జరిగిందని ఆ సంస్థ అధ్యక్షులు ముక్కా సత్యనారాయణ తెలిపారు. ఈ బిరుదు ప్రదానం చేసినందుకు ప్రముఖ కవులు సాహితీ వేత్తలు అభినందించారు.




**"మహానటి" కవితకు అవార్డు**

ఎస్.డబ్ల్యు.ఎ.కు పబ్లిసిటీ సెక్రటరీగా ఉన్న మూర్తి, గారికి, సావిత్రి కళాపరిషత్ కొత్తపట్నం నిర్వహించిన మహానటి కవితలు లు కుగాను అంతర్జాలంలో సంకలనం కోసం నిర్వహించిన పోటీలో ఉత్తమ కవితా రాసినందుకుగాను "మహానటి ఒక సుందర దృశ్యం ... జీవితంలో నైనా నటనలో నైనా ఒక విషాదకావ్యం” అనే కవిత రాసినందుకు అభినందిస్తూ ఉత్తమ కవితగా ప్రశంసాపత్రం ఆ సంస్థ అధ్యక్షులు వ్యవస్థాపకులు రావినూతల భరద్వాజ్ అభినందనలు తెలుపుతూ ప్రశంసా పత్రం అందించారు. ఈ ప్రశంసాపత్రం అందుకున్న మూర్తికి పలువురు కవులు అభినందనలు తెలిపారు.




**"శ్రీ శ్రీ సాహిత పురస్కారం"**

ప్రముఖ కవి శ్రీశ్రీ జన్మదినం సందర్భంగా పరిమళం నిర్వహించిన ఒక కార్యక్రమంలో శ్రీ మూర్తికి "శ్రీ శ్రీ సాహిత్య పురస్కారం" లభించింది. ఈ అవార్డును పరిమళం దర్శకుడు కాసి సత్యనారాయణ ప్రదానం చేశారు. శ్రీ మూర్తికి అధ్యక్షులు రావుల రాజేశం, ఇతర తోటి కవులు అభినందనలు తెలిపారు.



# కీర్తి కిరీటాలు

## తియారా మిస్ ఒడిషా 2021' గా రేవతి మొహంతి




భువనేశ్వర్ కు చెందిన మిస్ రేవతి మొహంతి అనే 18 ఏళ్ల బాలిక మార్చి 28న ఆరుగురు ఫైనలిస్టుల్లో 'టియారా మిస్ ఒడిశా 2021'గా కిరీటం గెలుచుకుంది. ఇది 5 రౌండ్ల పోటీ - పరిచయం, ర్యాంప్ వాక్, సాధారణ ప్రశ్నోత్తరాలు, వ్యక్తిగత ప్రశ్నోత్తరాలు రౌండ్ మరియు చివరిగా క్రౌనింగ్ రౌండ్.

ఆమె ఫ్యాషన్ టెక్నాలజీ యొక్క కెఐఐటి స్కూల్ లో 1వ సంవత్సరం విద్యార్థి. ఆమె తల్లి ఉపాధ్యాయురాలు, తండ్రి న్యాయవాది. అందాల పోటీల తన ప్రయాణంలో తనను తాను తెలుసుకుంటూ, ఆమె అనుత్పాదక అనుభూతి చెందుతున్న ఒక సమయంలో, ఆమె సోదరి ఈ రంగం గురించి సూచించింది మరియు ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందించింది. ఆమె అభిరుచులలో డిజైనింగ్, డ్యాన్స్, కొత్త భాషలు నేర్చుకోవడం, ఈత కొట్టడం, సంగీతం వినడం మరియు కుట్టడం ఉన్నాయి. ఆమె మాటలలో, "నా కుటుంబానికి, స్నేహితులకు, ఉపాధ్యాయులకు నేను కృతజ్ఞతలు చెప్పలేను, వారి మద్దతు లేకుండా నేనెన్నడూ ఇంత దూరం రాలేను." ఏదో ఒక రోజు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఆమె కోరుకుంటుంది. ఆమె మంచి ఫ్యాషన్ డిజైనర్ కావాలని లక్ష్యంగా పెట్టుకుంది. లక్ష్యాలను సాధించడానికి తీవ్రంగా కృషి చేస్తోంది.

ఆమె తల్లిదండ్రులు శ్రీ రాజేంద్ర ప్రసాద్ మొహంతి మరియు శ్రీమతి సుప్రియ పట్నాయక్; నాన్నమ్మ, తాతగారు దివంగత ప్రవాసిని & కిశోర్ మోహన్ మొహంతి; అమ్మమ్మ, తాతగారు: దివంగత అనురాధ & నిత్యానంద్ పట్నాయక్.

ఈ యువ శిష్టకరణం అమ్మాయి తన కలలను నెరవేర్చుకోవాలని లేఖ కోరుకుంటుంది!

## వాయిస్ ఆఫ్ ఆంధ్ర'లో రాహుల్, కర్ణిక ప్రతిభ

యువ సంగీత గాయకులు ప్రతిభావంతులు, రాహుల్ మంత్రి మరియు కర్నిక పట్నాయక్ అన్ని రౌండ్ల ద్వారా ఎలిమినేట్ అయ్యారు మరియు హిందీ విభాగంలో మొదటి ఆరు పోటీదారులలో 'ఆంధ్ర బ్రాహ్మణ సమాజమ్', రాయ్‌పూర్, ఛత్తీస్ ఘడ్ లోని 'వాయిస్ ఆఫ్ ఆంధ్ర' కోసం చేరుకున్నారు. గ్రాండ్ ఫైనల్ కోసం వారికి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. విజయ శిఖరానికి చేరుకున్న మరెన్నో టాలెంట్ షోలలో విజయవంతం కావడానికి లేఖ వారిని ప్రోత్సహిస్తుంది.

మరిన్ని వివరాలకు: https://fb.watch/5KbG-14iIo/





## సంధ్య రాజ్ కు "నారీ శక్తి శిఖర్ సమ్మాన్' అవార్డు

రాయ్ పూర్ కు చెందిన అత్యంత ఔత్సాహిక మహిళల్లో ఒకరైన శ్రీ సంధ్య రాజ్ కు ఈ ఏడాది 2021సంవత్సరానికి గాను వక్తా మంచ్ చత్తీస్ గఢ్ అనే సామాజిక సంస్థ 'నారీ శక్తి శిఖర్ సమ్మాన్' అవార్డు ను ప్రదానం చేసినట్లు నివేదించడం మాకు గర్వంగా ఉంది.

ఈ సంస్థ మురికివాడల పిల్లలకు, వృద్ధాప్య గృహాలకు, బలహీన వర్గాల ప్రజలకు ఆహారం, వైద్య సహాయం, విద్యకు సహాయపడుతుంది. కళ మరియు సంస్కృతి, సాహిత్యం, క్రీడలు మరియు సామాజిక పని రంగంలో గణనీయమైన సేవలను అందించే కొద్దిమంది వ్యక్తులను ప్రతి సంవత్సరం గౌరవించి, సత్కరిస్తారు.


वक्ता मंच

(छ.ग.प्रदेश की सामाजिक-साहित्यिक-सांस्कृतिक संस्था)

नारी शक्ति शिखर सम्मान-वर्ष2021

श्रीमती संध्या राज जी

आपके द्वारा जीवन व समाज के विविध क्षेत्रों में आगे बढ़कर चुनौतियों का सामना करते हुये नई मंजिले तय की गई है। आपके इस सशक्त प्रयास से अन्य महिलाओं को भी प्रेरणा प्राप्त हुई है।

आपके समाज सापेक्ष कार्यों का अभिनंदन करते हुये आज 15 मई 2021 को छत्तीसगढ़ प्रदेश की राजधानी रायपुर में यह संस्था आपको वर्ष 2021 के "नारी शक्ति शिखर सम्मान" से सम्मानित करती है।

हमारी कामना है कि आप भविष्य में भी निरंतर प्रगति के पथ पर अग्रसर होते हुये सफलता की नई ऊंचाइयों को स्पर्श करेंगी।

राजेश पराते, अध्यक्ष, मो. 9827928850

देवेन्द्र सिंह चावला, सचिव

शुभम साहू, संयोजक, मों. 9165599995

"हम ही रखेंगे-हम ही रखेंगे-अपना भारत सुंदर"

कार्यालय : चावला स्टेशनरी, कालीबाड़ी चौक, रायपुर छ.ग.



ఈ సంవత్సరం, వైద్య సహాయం, మందులు, ఆహారం, దుస్తులు, కషాయం, ముసుగులు, కిరాణా సామాగ్రి మొదలైన వాటితో కోవిడ్ మహమ్మారి సమయంలో బలహీన వర్గాల ప్రజలకు మద్దతు ఇచ్చినందుకు, శ్రీ సంధ్యా రాజ్ ను సత్కరించారు.

ఆమె భర్త శ్రీ రాజు మంత్రి, తండ్రి శ్రీ నాగుమంత్రి సత్య కామేశ్వర్ రావు, మావగారు శ్రీ మంత్రి వెంకట్ రావు, పిల్లలు రాహుల్ మరియు ఆయుషి. ఆమె అర్హత బి.ఎ, బి.ఎడ్, ఎల్.ఎల్.బి, ఎం.బి.ఎ, ఎల్.ఐ.సి ఆఫ్ ఇండియాలో ఉద్యోగం. ఆమె ఇతర అభిరుచులు శాస్త్రీయ నృత్యం, సంగీతం, యాంకరింగ్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు.

లేఖ తరపున అభినందలు. ఆమెకు మరెన్నో మైలురాళ్ళు సాధించాలాల్సి, సమాజానికి ప్రేరణగా ఉండాలని ఆశిస్తున్నాము.

## మన శాసనసభను వివరించిన అభిసాత్విక

పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అనడానికి ఇదో చక్కటి ఉదాహరణ. చిరంజీవి దుగ్గివాలస అభిసత్విక పట్నాయక్,శ్రీ దుగ్గివలస రాంప్రసాద్ పట్నాయక్ కుమార్తె (శ్రీ చైతన్య టెక్నోస్కూల్ నాల్గవ తరగతి విద్యార్థి).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ గురించి వివరించే చక్కని విశ్లేషణాత్మక వివరణ మరియు ప్రస్తుత శాసనసభ్యులు వివరాలతో కూడిన యూట్యూబ్ వీడియోలో చూడండి.

https://youtu.be/DgteexpVqQM



## సంపాదకీయం

# సంపాదకీయ శీర్షిక

మన బంధువుల చాలామంది జీవితాలు, కరోనా కారణంగా, భారంగా మిగిలాయి. ఈ సమయం లో మన బంధువులందరికీ ఆత్మీయ విన్నపం.

నేడు ఈ కరోనా వంటి భయంకర విషూచి మానవాళి పై విషం గక్కుతున్న వేళ, మానవుని జీవితం తల క్రిందులు అవుతున్న వేళ, మనం అందరం కాల మహిమను అర్థం చేసుకోవడానికి ప్రయిత్నించాలి.

తన శరీరం, సిరిసంపదలు, అధికారం శాశ్వతమనే భావనతో ప్రకృతి విరుద్ధమైన తప్పులు చేస్తూ, ప్రకృతిని కబళిస్తున్న వేళ, ఆ ప్రకృతే ఇపుడు మానవాళి కళ్ళు తెరిపించడానికి ఈ విధమైన సూచనలు చేస్తుందా? అని గమనించాలి. తాము



చేసిన తప్పులు సరిదిద్దు కోవడానికి మానవాళి ఇప్పటికైనా ప్రయత్నించాలి.

ఈ కరోనా సృష్టి కి కారణం - ఒక దేశపు ఆధిపత్య ఆలోచనలా? లేక ఆ దేశపు ఆహారపు అలవాట్లా? అని ఆలోచించే ముందు -----

మానవాళి చేస్తున్న తప్పిదాలే విధ్వంసాలకు కారణం అని అందరూ గుర్తించాలి. మనం తక్కువ కాలంలో ఎక్కువ సాధించాలి లేదా ఎక్కువ సంపాదించాలనే తపన మరియు ఆలోచనలతో నైతిక విలువలకు పాతర వేస్తూ, భవిష్యత్ తరాలకు ఆస్తులను ఇస్తున్నామా లేక భూ వాతావరణం లో నీరు,పరిశుభ్రమైన గాలి లేని భూ తాపం పెరిగిన ఎడారులను మిగిలిస్తున్నామా? అని ఆలోచించాలి.

ఈ నాటి పరిస్థితులకు మనమే కారణం కాదా? ఆత్మ శోధన చేసుకోండి. ధనం మూలం ఇదం జగత్ అంటూ, ధనార్జన కోసం పరుగులిడడమే కానీ, మనకు వస్తున్న రోగాలకు మూల కారణం మన అలవాట్లు, మన నడవడికలే అని ఎప్పుడైనా ఆలోచించామా?

ప్రశాంతత కోసం చేసే భగవత్ ధ్యానం కూడా స్టేటస్ కోసమో, ఆర్భాటం కోసమో, చేస్తున్నామే తప్ప, మనసా, వాచా, కర్మా భగవంతుని కోసం చేయడం లేదు.

ఈ సమయంలో అందరూ ఆలోచించవలసిన ఇంకొక విషయం - ఇంట్లో పెద్దవారమైన మనమే నైతిక విలువలు పాటించకుండా, పిల్లలకు మంచి మాటలు చెపితే వాళ్లు వింటారా?

అతి సర్వత్రా వర్జియేత్ అని చెప్పారు మన పూర్వులు.

అతి ఎల్ల వేళలా మంచిది కాదు. మనం ప్రకృతి వనరులను అతిగా వ్యర్థం చేస్తున్నాం. విజ్ఞాన శాస్త్రాన్ని, మేధస్సును కూడా లోక కళ్యాణం కోసం కాకుండా, స్వంత ప్రయోజనాల కోసం అతిగా వాడుకుంటున్నాము. అతి వినాశకారి అయిన కరోనా విషూచి కూడా మానవాళి యొక్క అతి పరిశోధనలకు భయపడి, ప్రయోగశాల నుండి తప్పించుకొని, ఆ మానవాళి పై తిరుగపడుతున్న అతి ప్రమాదకారి అయిన విషూచి. దీనిని నుండి కోలుకోవడానికి అతిగా మందులు వాడి, వివిధ రంగుల ఫంగస్ లను మానవుడు కొని తెచ్చుకుంటున్నాడు. అతిగా భయపడి, మరణం అంచులకు చేరుతున్నాడు. ప్రస్తుత పరిస్థితుల్లో అతి భయం కూడా అనారోగ్య హేతువు.

కాబట్టి, మంచి నడవడిక తో, మంచి అలవాట్లతో, మంచి ఆలోచనలతో ఆరోగ్యంగా ఉందాం. రేపటి భవిష్యత్ కు ఆరోగ్యమైన సమాజాన్ని తయారు చేద్దాం.

లోకాః సమస్తాః సుఖినో భవంతు .

మీ బంధువు

అనంత ప్రసాద్.

## ముఖాముఖీ

# బహుళ నైపుణ్య సదాలోచనాపరుడు

*శిష్టకరణాల అభివృద్ధి మరియు వారిలో గల టాలెంట్ ని వెతికి వెలికితీసి, నలుగురికీ తెలియపర్చి స్ఫూర్తిని కలిగించడం లాంటి సేవచేయడంలో ఉత్సాహం చూపే మనందరికి తెలిసిన వ్యక్తి. శిష్టకరణాల వాట్సాప్ గ్రూపులద్వారా మనందరితో సంభాషించడం, ఉపయోగపడే సూచనలు, సమాచారం అందరికీ తెలియజేయడం చేస్తుండే వ్యక్తి. ఆయనే* ***సదాశివుని లక్ష్మణరావు*** *గారు. మనందరమూ ఇష్టపడే వ్యక్తి. . మనందరికీ కావాల్సిన వ్యక్తి. వారితో ఈ ముఖాముఖి పరిచయం అందజేయడం అదృష్టంగా భావిస్తోంది మీ శిష్టకరణం లేఖ.*

**మీ తల్లిదండ్రులగురించి మరియు మీ బాల్యంగురించి తెలపండి?**

మా నాన్నగారు లేటు సదాశివుని కోటేశ్వరరావుగారు. ఆయన తెలుగు టీచర్ గా పనిచేశారు. మా అమ్మగారు శ్రీమతి సదాశివుని (డబ్బీరు) భానుమతి గారు. గృహిణి. నాకు ఇద్దరు చెల్లెండ్రు మరియు ఒక తమ్ముడు.

**మీ విద్యాభ్యాసం వ్యవసాయశాస్త్రంలో జరిగినదా? మీ ఉన్నతచదువులగురించి చెప్పండి?**

నా ప్రాథమిక విద్య అంతాకూడా శ్రీకాకుళం జిల్లా గ్రామీణప్రాంతాలలోనే జరిగినది. టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుకున్నాను. బైపిసి గ్రూపులో కాలేజి ఫస్టు వచ్చాను. తదుపరి బాపట్ల వ్యవసాయకళాశాలలో బియస్సీ (అగ్రికల్చర్) చదివి 9. 25 ఓజిపియే తో మూడవ రేంకు సాధించాను. మొదటి ప్రయత్నంలోనే ప్రముఖ ప్రభుత్వరంగ బ్యాంకు అయిన ఇండియన్ బ్యాంకు లో అధికారిగా ఎంపికకాబడి 1984 నం లో జాయినయాను.

**ఇండియన్ బ్యాంకులో మీ ప్రస్థానం ఎలా ఉండింది తెలుపగలరా?**

బ్యాంకులో చేరిన తొలినాళ్ళలోనే ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకర్స్ వారిచే నిర్వహించబడిన సిఏఐఐబి ఉత్తీర్ణుడైనాను. దీనివలన బ్యాంకులో పదోన్నతులు పొందగలిగాను. ఇండియన్ బ్యాంకులో బ్రాంచిమేనేజరుగా, గ్రామీణాభివృద్ధికేంద్రం అధికారిగా, కృష్ణాజిల్లా లీడ్ డిస్ట్రిక్టు మేనేజరుగా, రీటైల్ బ్యాంకింగు సెగ్మెంట్ రీజనల్ హెడ్ గా, డిప్యూటీ జోనల్ మేనేజరు (సెకండ్ ఇన్ కమాండు, చిత్తూరు జోన్ )గావివిధ హోదాలలో పనిచేసి చివరగా సికిందరాబాదు బ్రాంచి మేనేజరుగా ఉంటూ ఆరోగ్యపరమైన కారణాల వలన ఆరు సంవత్సరాల ముందే స్వచ్ఛంద పదవీ విరమణ చేయడం జరిగింది. బ్యాంకు ఆఫీసరు సంఘాల కార్యవర్గంలో సభ్యునిగా పదవులు నిర్వహించాను. విధినిర్వహణలో చాలా ప్రతిష్ఠాత్మక అవార్డులు, గుర్తింపులు లభించాయి. నా తల్లిదండ్రులనే నా విజయాలకు మూలకారణంగా భావిస్తాను. మనకు అనంతమైన విజ్ఞానసంపదను (ముఖ్యంగా విలువైన గ్రంథాలరూపంలో) అందించిన గురువులందరికీ నేనెంతో ఋణపడిఉంటాను. ఆ విజ్ఞానసాగరంలో వెతికి విలువైన రత్నాలను వెలికితీసి నేటి తరాలకందించవచ్చన్నది నా అభిప్రాయం.

**మన శిష్టకరణాలకు, వారి అభివృద్ధికి మీరేవిధంగా సహాయపడ్డారో మన లేఖపాఠకులకు తెలపగలరా?**

నేను విజయవాడలో పనిచేసినపుడు అక్కడ కృష్ణాజిల్లా శిష్టకరణసంఘం పునరుద్ధరణలో పాల్గొని శ్రీ బలివాడశివకుమార్ పట్నాయక్ నాయకత్వంలో దృఢమైన సంఘనిర్మాణంగావించడం జరిగింది. వివిధ జిల్లాలలో మన శిష్టకరణసంఘాలవారి వనభోజనాలకు తప్పనిసరిగా హాజరై అక్కడ ఆనందోత్సాహాలతో గడుపుతున్న మనవారిని చూడడం నాకు ఆనందదాయకం. కొన్నిసార్లు ఆహ్వానంలేకపోయినా హాజరయిన సందర్భాలున్నాయి. శ్రీ దధిరావు సత్యమూర్తిగారి ఆధ్వర్యంలో విజయనగరం నుండి వెలువడుతున్న "శిష్టప్రతిభ" మాసపత్రికలో మన శిష్టకరణాలగురించి వ్యాసాలు రాయడం జరిగింది. రాష్ట్రం నలుచెరగులనున్న శిష్టకరణాల సంఘాల నుంచి నాకులభించిన ప్రోత్సాహం మరియు ప్రశంసలు మరిచిపోలేనివి. నా సేవలు గుర్తించి ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం ప్రచార కార్యదర్శిగా నియమించడంజరిగింది.

అలాగే నాకు చాలా సంతోషాన్ని తృప్తినిచ్చినది నేను మన శిష్టకరణాల వ్యాపారస్తుల కోసమే ప్రత్యేకంగా ప్రారంభించిన బిజినెస్మేన్ -శిష్టకరణం అనే వాట్సాప్ గ్రూపు. . అందులో చాలామంది సభ్యులు ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు



మంచిసమాచారాన్ని గ్రూపుద్వారా తెలుసుకుని తమ వ్యాపారంలో లాభాలు సంపాదించినట్లు నాకు కృతజ్ఞతలు తెలియ జేయడం మరిచిపోలేనిది. వ్యాపారస్తులకు ఋణాలందజేయడంలో నా అనుభవాలతో సభ్యులకు సలహాలివ్వడం జరుగుతోంది. అలాగే శిష్టకరణాలలో పూర్వకాలంలో చాలామంది సాహితీకారులు, శతకకారులు ఉండేవారు. ఆ పూర్వవైభవాన్ని తీసుకురావడానికి వీలుగా "కలం స్నేహితులు" అడ్మిన్లలో ఒకరిగా ఉండి చక్కని వాట్సాప్ గ్రూపు విజయవంతంగా నిర్వహించడం జరుగుతోంది. దానిలో సభ్యుల రచనలను నాలుగు కవితాసంకలనాలను పిడియఫ్ రూపంలో తయారు చేయించడం జరిగినది. మాతృదినోత్సవం, సింహాచలం పై సంకలనాలు మంచి గుర్తింపు పొందాయి. కవితలు, కథలు రాయడమన్నా వ్యంగ్యచిత్రాలు కార్టూన్లు గీయడమన్నా నాకు భలే ఇష్టం. కార్టూన్లను 1983 నుంచి గీస్తున్నాను. రాష్ట్ర స్థాయిపోటీలో బహుమతులు పొందిన కార్టూన్లతో పాటు ఇంతవరకు 2000 పైగా కార్టూన్లు ప్రచురించబడ్డాయి. తెలుగు కార్టూనిస్టుల సంఘంలో కీలకసభ్యుడిని. ఆలిండియా తెలుగు కార్టూనిస్టుల డైరెక్టరీ2021 సంకలనంచేసి విడుదలచేయడం జరిగినది. ఇది అందరిమన్ననలను పొందినది.

**మన శిష్టకరణాలకు మీరిచ్చే సందేశం ?**

ఏదైనా సహాయం కోరి మీ దగ్గరకు వచ్చే శిష్టకరణ వ్యక్తికి సాధ్యమైనంత త్వరగా సాయంచేయండి. లేదా వారు ఆ సహాయం పొందడానికి మీసలహా, సహకారం అందజేయండి. మనలోని అనైక్యత వలన 1970 నుంచి 2009 వరకు బిసి సదుపాయాలు అనుభవించలేకపోవడం వలన ఎంతో వెనుకబడ్డాం. శిష్టకరణాభివృద్ధే ధ్యేయంగా అందరమూ ఐకమత్యంగా పోరాడవలసిన అవసరం ఉంది. అపుడే జాతీయస్థాయిలో ఓబిసి సాధించగలం. దీనికోసం నా సంపూర్ణ సహకారం ఎల్లవేళలా ఉంటుంది. శిష్టకరణ సమాచారాన్ని ప్రపంచ నలుమూలలకు అందజేయడంలో ఘనమైన పాత్రను పోషిస్తున్న మన శిష్టకరణ లేఖ బృందానికి నా ప్రశంసాపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. వారి ఐక్యవేదిక వెబ్ సైట్ లో సమాచారం దేశవిదేశాల్లోని శిష్టకరణాలకు క్లిక్ ఆఫ్ ఎ బటన్ కి అందుబాటులో ఉండడం ముదావహం.

*ఉన్నదానితో సంతృప్తికరజీవితాన్ని గడపడమే పరమావధిగా భావించే వ్యక్తి లక్ష్మణరావు గారు వారి సతీమణి సదాశివుని (కాశీమహంతి) మంజుల, ఇద్దరు కుమారులు శివభార్గవ్ మరియు దీపక్ కుమార్ లతో భేషజాలులేని జీవితం గడుపుతున్నారు. అవకాశాలు మెండుగా ఉన్నా ఉన్నతపదవులు తీసుకోడానికి మొగ్గుచూపలేదు. అలాగే విదేశాలలో పనిచేసే అవకాశం వచ్చినా వదులుకున్నారు. స్వచ్ఛందపదవీ విరమణ అనంతరం ప్రైవేటు మరియు కోపరేటివ్ బ్యాంకులలో వచ్చిన ఉద్యోగ అవకాశాల్ని వదులుకుని వారిసమయాన్ని వారికి అత్యంత ఇష్టమైన సంఘసేవాకార్యక్రమాలు, శిష్టకరణసంఘసేవ మరియు సాహిత్యం, కార్టూనింగులలో గడపడం చేస్తున్నారు. వారి సదాలోచనలతో చేసే అన్ని ప్రయత్నాలలో విజయం సాధించాలని లేఖ శుభాకాంక్షలు తెలుపుతోంది.*

# ఆలంబన క్షేత్రం

## ఆణిముత్యం ఈ AP శ్రీను

రాజాం శిష్ట కరణ సంఘం సభ్యుడు మరియు PRO అనంతపట్నాయకుని శ్రీను గారు తన విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ సంఘం లో ఉన్న పేద కుటుంబాలకు సేవ చేస్తూ, ఐసోలేషన్ లో ఉన్న వారికి తను సరుకులను వాళ్ళ ఇంటికి చేరుస్తున్నారు.మాటలు తక్కువ చేతలు ఎక్కువ అన్న మాట కు నిదర్శనం శ్రీను గారు.ఇలాంటి సహాయం చెయ్యడం వలన తనకు ఎటువంటి లాభాపేక్ష అయితే లేదు.తన జీవితం కులం కు అంకితం అంటుంటారు ఆయన.అంత మంచి వారి గురించి మన మాటలలో చెప్పలేం అంతే. ఇలాంటి వారు ఉన్నారు మన కులం లో కానీ మా రాజాం సంఘం కి దొరికిన చిన్న పాటి ఆణిముత్యం ఈ అనంతపట్నాయికుని శ్రీను






## టెక్కలి లో శిష్టికరణ యూత్ సమాజ సేవ

శ్రీకాకుళం జిల్లా టెక్కలి లో శిష్టికరణ యూత్ తరుపున మన టెక్కలి లో ఈ కరోనా కష్టకాలం లో ఉపాధి లేకపోతే ఆర్థికంగా గా ఇబ్బంది పడుతున్న మన టెక్కలి లో గల శిష్టికరణ కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులు










పంపిణీ చెయ్యడం జరిగింది. కొంతమంది యువత మంచి మనసుతో ముందుకు వచ్చి కార్యక్రమం జయప్రదం చేశారు. ఈరోజు 27-5-2021 ఈ కార్యక్రమం లో సదాశివుని రవికుమార్, బెహరా కిరణ్, బలివాడ అశోక్, శివ కుమార్ పట్నాయక్, సదాశివుని విఠల్ పట్నాయక్ పాల్గున్నారు.

## జర్నలిస్ట్ ఆనంద్ కు చేయూత

ప్రజాసమస్యలపై నిరంతరం పాత్రికేయునిగా శ్రమించిన కాసీమహంతి ఆనంద్ కృష్ణకుమార్ వైద్య ఖర్చుల సహాయార్థం టెక్కలి శిష్టకరణం సంఘం తరపున టెక్కలి సంఘ సభ్యులు 12111/- రూపాయల సహాయాన్ని ఆయన స్వగృహంలో ఆయనకు అందించడం జరిగినది..




## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి.

SOLEN PHARMACEUTICALS Enriching lives......

సంప్రదించండి : 8074800939


## శిష్టకరణం విద్యార్థుల కోసం
## ఉపకార వేతనాలు




శ్రీ కరకవలస సీతారామ మూర్తి పట్నాయక్ & శ్రీమతి కరకవలస నవనీతం స్కాలర్‌షిప్

శ్రీ వురిటి వెంకట రమణ & శ్రీమతి వురిటి గిరిజ స్కాలర్‌షిప్

- బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థులు ప్రదర్శనల ఆధారంగా ఇవ్వబడతాయి.
- ప్రతి విద్యా సంవత్సరం చివరిలో నేరుగా విద్యార్థులకు ఒక సారి అందజేయబడతాయి.
- ఇది శిష్టకరణం విద్యార్థులకే (ఇంటర్ మరియు పదవ తరగతి)
- విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.

దయచేసి దీని గురించి అందరికి చెప్పి, యోగ్యమైన శిష్టకరణం విద్యార్థులను గుర్తించుదాం.

సంప్రదించండి :
Ge.kravi@gmail.com
లేదా 9652233372.

## రెడ్ క్రాస్ సొసైటీ కి విరాళం

శ్రీకాకుళం పట్టణం, ప్రభాకర్ కాలనీకి చెందిన విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త డా. ఆరికతోట కనకరాజుగారు మరియు వైద్యాధికారిణి శ్రీమతి డాక్టర్ ఆరికతోట ఉమా దంపతులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, శ్రీకాకుళం జిల్లా వారికి విరాళంగా రూ. 10,000/- 23-5-2021 నాడు అందజేశారు.

రెడ్ క్రాస్ ఛైర్మన్ శ్రీ పోలుమహంతి జగన్మోహనరావుగారి నాయకత్వంలోని వలంటీర్లు కోవిడ్ పేషెంట్లకు, హోమ్ క్వారంటైన్ లో ఉన్న వారికి.. చక్కని సేవలందిస్తున్నందుకు మెచ్చుకుని కోవిడ్ పేషెంట్లకు మందులు మరియు ఆహార ఏర్పాట్ల ఖర్చు నిమిత్తంగా ఈ విరాళం అందజేసినట్లు తెలిపారు.

వీరికి అభినందనలు తెలుపుదాం.. ఇది ఎందరికో స్ఫూర్తిదాయకం.

సదాశివుని లక్ష్మణరావు
విశాఖపట్నం..23-5-2021



# ఆలంబన క్షేత్రం

## శిష్ట కరణాలకు సురేష్ బాబు సేవలు



శిష్టకరణాలందరికీ కరోనా వ్యాధిపై సూచనలు, సలహాలు అందిస్తున్నట్లు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు, ఈ వ్యాధి పట్ల ఎవరు భయ పడాల్సిన అవసరం లేదని మనోబలంతో ముందుకు సాగాలని. అన్నారు. ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఎవరికైనా అపోహలు ఉంటే వెంటనే తన ఫోన్ నెంబర్ కు (3440675670) సంప్రదిస్తే ఉచితంగా సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఎవరికైనా ల్యాబ్ టెస్టింగ్‌లు కావాలంటే వారి ఇంది వద్దనే సాంపిల్స్ సేకరించే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున శిష్టకరణాలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని డాక్టర్ సురేష్ బాబు కోరారు.

## తన వంతు సేవలో వికాస్



ఈ యువకుడు భరత్ వికాస్ గత కొద్ధి సంవత్సారాలుగా హైదరాబాద్ లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే వివిధ సేవా సంస్ధలు ద్వారా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇప్పటి వరకు 10 సార్లు రక్తదానం చేసారు.

ఈ కరోనా పాండమిక్ లోనూ యువత మరింత ముందుకు వచ్చి రక్తదానం మరియు వివిధ సేవా కార్యక్రమాల్లో ఈ యువకుడిలా పాల్గొనాలని ఆశిద్దాం.

## మన్యం బాబురావుచే నిరుపేదలకు నిత్యావసరాల పంపిణీ

కరోనా మహమ్మారి సెకండ్ వేవ్ విజృంభిస్తున్న తరుణంలో ఉపాధి కోల్పోయి పేదలు ఆకలితో అలమటి స్తున్నారని అంతర్జాతీయ హ్యూమన్ రైట్స్ ఉపాధ్య క్షుడు,జాతీయ అవార్డు గ్రహీత మన్యం బాబురావు ఆవేదన వ్యక్తం చేసారు. శనివారం కంచరపాలెం మెట్ట ప్రాంతంలో నిరుపేదలకు నిత్యావసరాల పంపిణీ చేశారు.ముందుగా కరోనా బారిన పడి మృతిచెందిన వారికి ఆత్మ శాంతి కలగాలని రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేనివిధంగా అనేకమంది ప్రాణాలు విడిచి, కొంతమంది అనాధలయ్యారని,అసంఘటిత కార్మికు లను, నిరుపేదలను ఆదుకోవాల్సిన అవసరం ఉంద న్నారు.తన వంతు సహాయంగా సేవా కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా నిలుస్తున్న జర్నలిస్టు లు



కరోనా బారిన పడి ప్రాణాలు పోగొట్టుకున్నారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అల్లెన మహావీర్ భారత్ కుమార్ మాట్లాడుతూ క్లిష్ట సమయం లో సామాన్యులను దోచుకుంటున్న ప్రవేట్ ఆసుపత్రుల పనితీరుపై విమర్శించారు. ప్రతీ ప్రవేటు ఆసుపత్రిని ప్రభుత్వ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కోరారు.

## లాక్ డౌన్ లో కీర్తి పట్నాయక్ సేవలు

కరోనా లాక్ డౌన్ సమయంలో కూడా శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి కీర్తి పట్నాయక్ సేవలు కోనసాగుతునేవుంది. ఆన్లైన్ లో కరోనా సోకిన గర్భిణీ స్త్రీలకు ఉచిత ట్రీట్మెంట్, కౌన్సిలింగ్, సలహాలు సూచనలు, ఇప్పించడం, అరుణ అనే గర్భిణీ పేషెంట్ కి నెగెటివ్ ప్లాస్మా అందించడం సహాయపడటం, అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి ఆక్సిజన్ బెడ్ లు దొరక్క ఇబ్బంది పడిన కరోనా పేషంట్ లకు ఆక్సిజన్ బెడ్ లు ఇప్పించడం జరిగింది.

ఎక్కడ రెమిడీ సివిర్ ఇంజెక్షన్ లు అందుబాటులో ఉన్నాయో కనక్కోని పేషెంట్ లకు వివారాలు అందించడం, కరోనా పరిక్షలకై ఇంటి వద్దకు వైద్యులను పంపి పరిక్ష చేయించి, చికిత్స చేయించండి, హోం ఐసోలేషన్ లో వున్న పేషెంట్ లకు మనోధైర్యం కల్పించడం, భోజన సదుపాయం లేనివారికి భోజనం పంపిణీ చేయడం లో సహకారం అందించడం, వ్యాక్సిన్ రెండవ డోస్ అందుక ఎక్కడ దొరుకుతుందో తెలియక ఇబ్బందులు ఎదుర్కున్నా కొంత మంది పేషెంట్ లకు జోనల్ కమిషనర్ సింహాచలం గారికి దృష్టికి తీసుకువెళ్ళి వ్యాక్సిన్ వేయించడం లో సహాయం చేయడం ఇలా కరోనా




కష్ట కాలంలో ఆమెదైన శైలి లో శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి కీర్తి పట్నాయక్ గారు విశాఖపట్నం లో సేవలు అందిస్తున్నారు. కరోనా బారిన పడి మరణించిన కొన్ని కుటుంబాలకు ఆర్ధిక సహాయం కూడా అందించారు. అలాగే ఒక మంచి సూచన కూడా ఇచ్చారు శిష్ఠకరణ బంధువులు క్వారంటన్ లేక బాధ పడటం చూసి లాక్ డౌన్ కారణంగా మీటింగ్ లు లేక వెల వెల బోతున్న కమ్యూనిటీ హాల్స్ ను క్వారంటన్ పెట్టవలసిందిగా కుల పెద్దలను వాట్సాప్ గ్రూప్ లో ద్వారా అడగటం దానికి అనూహ్య స్పందన రావడం జరిగింది.

## ప్రజాసేవకు గుర్తింపుగా గురుప్రసాద్ కు సత్కారం

సోంపేట తహసీల్దార్ గురుప్రసాద్ ఎక్కడ ఏ సమస ఉన్న ప్రత్యక్షమై వాటి పరిష్కారంలో ముందువరుసలో ఉంటున్నారు.

ఒకసారి అస్వస్థతకు గురైన ఒక వ్యక్తిని ఆసుపత్రికి చేర్చేందుకు అంబులెన్సు ఉన్నా డ్రైవర్ లేరని తెలిసి వెంటనే పీ పీ కిట్ ధరించి అంబులెన్సు డ్రైవర్గా అవతారమెత్తారు. మరోసారి సోంపేటలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోతే, పోలీస్ అవతారమెత్తి ట్రాఫిక్ నితంత్రించారు. ఓసారి పాఠశాలకు సందర్శించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కోవిడితో ఓ మహిళ



మృతి చెందితే ఎవరూ అమె వద్దకు వెళ్ళలేదు. సమాచారం అందుకున్న తహసీల్దార్ హుటాహుటిన స్వర్గధామం రథం వెర్దాటు చేయడంతో పాటు ఆమె. మృతదేహాన్ని వాహనంలో ఎక్కించారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యలను పరిష్మరించడానిక్ వెళ్లేటపుడు కూడా గ్రామాభివృద్ధి విషయంలో జోక్యం చేసుకుంటుంటారు.

తహసీల్దార్ అందించిన సేవలకు సోంపేట సీనియర్ సివిల్ జడ్జీ కోటేశ్వరరావు ఇదీవల సన్మానించారు. ప్రభుత్వ ఉద్యోగులమనే భావన విడనాడి ప్రజాసేవకులమని గుర్తెరగాలని కలెక్టర్ నివాస్, జాయింట్ కలెక్టర్లు కూడ ఇ విషయాన్ని ఎప్పుడు నూచిస్తుంటారని గురుప్రషాద్ చెబుతున్నారు,

# ఆలంబన క్షేత్రం

## మండల వికలాంగుల సంక్షేమ సంఘం - వికలాంగుల కొరకు, వికలాంగుల చే

ఈ సంస్థ, పోలియో కారణంగా చిన్నప్పటి నుండి స్వయంగా వికలాంగుడైన శ్రీ పి.ఎస్.టి. పట్నాయక్ యొక్క దార్శనికత . అతను తన ఎక్కువ సమయాన్ని వీల్ చైర్ లోనే గడపాలి. వైకల్యత ఉన్న వ్యక్తులు ఎదుర్కొంటున్న బాధలను, ఇబ్బందులను అతను స్వయంగా అనుభవించడంతో, తనలాంటి ఇతర వ్యక్తులకు సహాయం చేయాలనుకున్నారు. మెట్రిక్యులేషన్ వరకు విద్యనభ్యసించినందున అతనికి కొన్ని ప్రభుత్వ పథకాల గురించి తెలుసు, కాబట్టి అతను మొదట్లో అచ్యుతాపురం మండలంలో నివసిస్తున్న వికలాంగులకు సహాయం చేయడం ప్రారంభించాడు. తరువాత తన మిత్రులలో కొందరి సహాయంతో అచ్యుతాపురం పాటు రాంబిల్లి, మునగపాక, మడగుల, పరవాడ గ్రామీణ మండలాల్లో పనిచేయడం ప్రారంభించాడు. కొంతకాలం తరువాత, అతను సంస్థను ఏర్పాటు చేసి, 1994 లో XXI/1860 సొసైటీ చట్టం కింద నమోదు చేసి, దీనికి మండల వికలంగుల సంక్షేమ సంఘం అని పేరు పెట్టారు, దాని పరిపాలనా



PST Patnaik receiving National Award

మరియు రిజిస్టర్డ్ కార్యాలయం విశాఖపట్నం నుండి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న అచ్యుతాపురం వద్ద ఉంది. శ్రీ పి.ఎస్.టి. పట్నాయక్ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శిగా ఎన్నికయ్యారు, కాబట్టి ఈ సంస్థ "వికలాంగుల కొరకు వికలాంగుల చే" నడుపబడుతున్న సంస్థ"గా ప్రసిద్ధి చెందింది. విదేశీ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ చట్టం కింద కూడా ఎంవిఎస్ఎస్ హోం మంత్రిత్వ శాఖలో రిజిస్టర్ చేయబడింది.

### ఇంటిగ్రేటెడ్ వికలాంగుల ఆశ్రమ పాఠశాల

విద్యకు సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆర్థికంగా వెనుకబడిన వికలాంగ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఎంవిఎస్ఎస్ వికలాంగ విద్యార్థులకు నివాస సదుపాయం ఉన్న పాఠశాలను 1998 సెప్టెంబర్ 1న ప్రారంభించింది, దీనిని అప్పటి విశాఖపట్నం జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. నరసింగరావు ప్రారంభించారు.



### ఒక విజ్ఞప్తి

వికలాంగుల ఆశ్రమ పాటశాల పూర్వపు రేకులు వున్న తరగతి గదులు నున్న భవనమునకు నూతన పిల్లర్లు వేసి స్లాబ్ వేయటం కొరకు 25 పిల్లర్స్ వేయవలసి వున్నది ఒక్కక్క పిల్లరుకి సుమారు 15000వేలు రూపాయలు ఖర్చు అవుతుంది అని అంచనా ఇ విధంగా వేయడం వలన విద్యార్థులకు తరగతి గదులు మరియు పడుకోవడానికి ఎంతో ఉపయోగ పడుతుంది భవిష్యతులో 3ఫ్లోర్ వేసుకోవచ్చు కాబట్టి మీరు మరియు మీ బంధు మిత్రులు ద్వారా ఒకటి లేదా రెండు పిల్లర్లు కు సహకరించాలి అని ప్రార్దన. దాతృతుంతో సహకరించిన వారి పేర్లు display చేయబడును.

Account details:

Mandala Vikalangula Samkshema Sangam
Axis Bank, A/c no: 919020009103406
IFSCode: UTIB0004121,
Atchuthapuram, Visakhapatnam, AP.

Mandala Vikalangula Sankshema Sangam
SBI A/c no: 30360430687
IFSCode: SBIN0006527
Pudimadaka branch at Atchuthapuram

P. S. T. Patnaik, 9989719158:
PhonePe, Google Pay, Paytm.





## యేలూరి శ్రీనివాస రావుకు సహాయం

గాజువాక శ్రీనగర్ లో నివాసముంటున్న శ్రీ ఏలూరి శ్రీనివాస్ రావు గారు కిడ్నీ ఫెయిల్యూర్ తో బాధ పడుతున్నారు. కులాభిమానుల, స్నేహితులకు విన్నవించగా మానవతా హృదయం తో రూ.20000/— పైగా దాతలు డైరెక్ట్ గా ఫోన్ పే ద్వారా అందించారు. ఆయన విన్నపాన్ని మన్నించి గాజువాక శిష్ట కరణ సంఘం అధ్యక్షులు, కార్యదర్శి, ఇతర కార్యవర్గ సభ్యులు అందరూ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు కుటుంబాన్ని స్వయంగా చరవాని లో కుటుంబాన్ని పరామర్శించి మానవతా దృక్పథంతో రు.12500.00 లు ఆర్థిక సహాయం అందజేసి యున్నారు. గాజువాక శిష్ట కరణ సంఘం సభ్యలందర్కి పేరుపేరున దన్యవాదములు. మా లేఖ టీం తరుపున మా తోడ్పాటు అందచేస్తాము. ఇంకేవేరైన దాతలు సహాయానికి అభ్యర్థిస్తూ. ఆయనకే డైరెక్ట్ గా ఫోన్ పే చేయగలరు.

Phone pay no — 8919399160

Contact No — 7013524072

మానవ సేవఏ మాధవ సేవ.—జె.వి.సి.బాబు



## రాధిక కుటుంబానికి సహాయం

విశాఖ జిల్లా తగరపువలస వాస్తవ్యులు మామిడిపల్లి రాధిక ప్రైవేటు జాబు చేస్తూ వారి కుటుంబం అమ్మ నాన్న , అన్నయ్య (మానసిక వ్యాధిగ్రస్తుడు) ను పోషిస్తున్నారు. ప్రస్తుతం లాక్ డౌన్ నేపథ్యంలో ఉపాధిని కోల్పోయి ఇబ్బందులలో ఉండడమే కాకుండా రాధిక అన్నయ్య శనివారం ఆరోగ్యం విషమించి స్వర్గస్తులయ్యారు. ఈ సమాచారం అందుకున్న "పట్నాయిక్స్ ఫ్యామిలీ వెల్ఫేర్" వాట్సఅప్ గ్రూప్ నిర్వాహకులు పక్కి ఉమా మహేశ్వరరావు, సంజుక్త పట్నాయక్ వారి గ్రూప్ సభ్యులు ద్వారా 6000 /- ను కలెక్ట్ చేసి మామిడి పల్లి రాధిక కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు పక్కి ఉమా మహేశ్వరరావు, బలివాడ శ్రీదర్ పట్నాయక్ (పోలీస్ డిపార్టుమెంట్), స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట —ఒడిశా

## సాంస్కృతిక కార్యక్రమం విజేతలు

వారి లేఖ నెంబరు ను ఎస్ కె ఎ/కుల్/01/04/21 ద్వారా తేదీ 27 ఏప్రిల్, 2021 న శిష్టకరణ్ అసోసియేషన్, భువనేశ్వర్ వారు, 'జూనియర్ గ్రూప్' కేటగిరీలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల విజేతల జాబితాను విడుదల చేసారు.




## స్వర్ణోత్సవ దంపతులు



శిష్టకరణం అసోసియేషన్, భువనేశ్వర్, ఒడిశా వారు శ్రీ నాగభూషణ్ పట్నాయక్ మరియు శ్రీమతి భారతి పట్నాయక్ దంపతులను వారి స్వర్ణోత్సవ వివాహ పర్వదినం పురస్కరించుకుని, వారిని ఘనంగా సత్కరించారు.

## కుమారి బలివాడ సాయి మేఘన



శ్రీ హరి మోహన్ పాత్రో (మన సంఘం శాశ్వత మెంబర్ మరియు ఆదిత్య బిర్లా గ్రూప్ నందు వృత్తి), శ్రీమతి B.మాధవి Bcom,M.A,(Public Adm), భువనేశ్వర్,ఒడిశా ల గారాలపట్టి కుమారి బలివాడ సాయి మేఘన సీబీఎస్సీ బోర్డు నందు పదవతరగతి నందు 96% మరియు ఇంటర్ నందు 95 శాతం సాధించి జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ - 2020 నందు పాల్గొని B-Tech(Mining) at NIT, రూర్కెల (Rec-Rourkela) నందు ప్రవేశించినది. ఆమె తండ్రి ఇదివరకే మైనింగ్ శాఖ నందు ఉండటం వలన సాయి మేఘనా కూడా అందులోకి ఆకర్షితులై ఇంజినీరింగ్ నందు మైనింగ్ సబ్జెక్టు ఎంచుకున్నారు.

ఆమె బాల్యం నుంచి అకడమిక్ వైపు చాలా ఆసక్తి కనబరిచి ఒడిస్సా రాష్ట్ర మూడవ ర్యాంక్ నేషనల్ స్కాలర్ షిప్ పరీక్ష 2009 నందు సాధించి అందరి మన్నలను పొందింది.ఈ పరీక్ష మిలీనియం పరీక్షా కౌన్సిల్, కేరళ వారు వారి ప్రైమరీ స్టాండర్స్ వారు నిర్వహించారు.

విద్య మాత్రమే కాదు సాంప్రదాయ నృత్యం సైతం అలవోకగా నేర్చుకొని ఒడిషా ప్రభుత్వం,వివిధ కళా సంఘాలు ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో తన సత్తా చాటింది.SKA భువనేశ్వర్ వారు సంవత్సర సాధారణ సమావేశం 2018 ఆమె ప్రతిభను చూసి ఘనంగా సత్కరించారు. ఇలా ఆమె వారి కుటుంబానికి కాకుండా కులానికి కూడా వన్నె తెచ్చింది.



## సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ

# కరోనా బాధితుల కోసం హెల్ప్ లైన్ సేవలు

కరోనా సంక్లిష్టతలో  శిష్టకరణ బంధువులకు ఎవరికైనా ఏ కష్టం ఎదురైన తామున్నామని భరోసా ఇస్తున్నారు మన శిష్టకరణ జాతీయ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ శ్రీ డీవీ కృష్ణారావు గారు,  శిష్టకరణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో  ఒక హెల్ప్ లైన్ ప్రారంభించారు.



హైదరాబాద్ పరిసర ప్రాంతాల శిష్టకరణ కుల బంధువులు ఎవరికైనా కరోనా సోకితే బెంబేలు పడవద్దనిమీకు సరైన సమయంలో, సరైన చికిత్స, బెడ్ వసతులు, ఆక్సిజన్, మందులు, భోజనవసతి, ఎక్కడ అందుబాటులో మీ పరిసర ప్రాంతాలలో ఉంటాయో సమాచాం తెలిపేందుకు మన శిష్టకరణ హెల్ప్ లైన్ సిద్ధంగా మీకోసం పనిచేస్తుందని డీవీ కృష్ణారావు గారు భరోసా ఇచ్చారు. కరోనా వ్యాక్సిన్ రెండో డోసు అందక ఇబ్బంది పడుతున్న వారు తమను సంప్రదించాలని కోరారు. అదే విధంగా ఎవరైనా మన బంధువులు కోవిడ్ తో మరణిస్తే వారి దహన సంస్కారం కార్యక్రమాలు మన సమాజ సంప్రదాయంతో ఎలా చేయాలో తెలియక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంటే, మీకు మేమున్నామని ఆయన అభయమిచ్చారు.

హెల్ప్ లైన్ సేవలు అందించే నిమిత్తం కరోనా వారియర్ల ఫోన్ నంబర్లు కూడా విడుదల చేశారు.

భోజన సరఫరా విభాగం కూడా నిర్వహించనున్నట్లు డీవీ కృష్ణారావు గారు తెలిపారు. ముఖ్యంగా  మియాపూర్, కొండాపూర్, మదీనా గూడ, చందానగర్, గచ్చిబౌలి, నల్లగండ్ల, హుడాకాలనీ, శేరిలింగంపల్లి, తారానగర్, బిహెచ్ ఈఎల్ ప్రాంతాల్లో ఎవరైనా  కోవిడ్ సోకి ఇంట్లో ఐసోలేషన్ ఉన్న వారికి  మధ్యాహ్నం, సాయంత్రం భోజనం పంపించేందుకు మన శిష్టకరణ ఆరోగ్య పరిరక్షణ కమిటీ మీకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంది.  మీ వివరాలు  ఫోన్ నంబర్, ఆధార్ కార్డు, పాజిటివ్ రిపోర్ట్, మీ లోకేషన్ మాకు షేర్ చేయండి. వెంటనే మీ ఇంటికి వచ్చి భోజన ప్యాకేజీ ని అందిస్తామని, భోజన సేవలకు శిష్టకరణ సంక్షేమ సంఘం అడిషనల్ ప్రధాన కార్యదర్శి మోటూరి నారాయణ రావు నంబరు 9346250304 కు సంప్రదించాలని ఆయన తెలియ జేశారు.




# శ్రీరామ నవమి కవి సమ్మేళనానికి విశేష స్పందన



తెలుగు భారతి సాహితీ సేవాసంస్థ, ఎస్ వి. ఫౌండేషన్, జనదీపిక, ప్రజాసేవలో మనం సంయుక్త ఆధ్వర్యంలో గత నెల18 తేదీనుండి 26 తేదీవరకు కవితలు వీడియో పోటీలు జరిగింది .ఈ కార్యక్రమంలో 540 మంది కవితలు. రాసారు 143 మంది కవులు వీడియో కవిత పోటీలలో పాల్గొన్నారు వీరిలో ప్రథమ విజేతలుగా ముగ్గురు, ద్వితీయస్థానం నలుగురు తృతీయస్థానం ఏడుగురు, ఐదుగురు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వబడ్డాయి

అలాగే వీడియో రూపంలో ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలుగా న్యాయ నిర్ణేతలు ఎంపిక చేసి ఈ కార్యక్రమానికి ప్రథమ విజేతలను గురు సహస్రవధాని కడిమెళ్ల శ్రీ రామచంద్ర వర ప్రసాద్ ప్రకటించారు .

ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసిన తెలుగు భారతి అధ్యక్షులు పి ఆర్ ఎస్ ఎస్ ఎన్ మూర్తి, ఎస్ వి ఫౌండేషన్  చైర్మన్ మోటూరి నారాయణరావు, జన దీపిక అధ్యక్షులు సున్నపు చిన్నారావు, ప్రజా సేవలో మనం గౌరవ అధ్యక్షులు డొంకడా అనంత ప్రసాదు అభినందనలు తెలిపారు.

వాణిజ్య ప్రకటనలు




Ornamental Bouquets made of Wax

**Palteru Jaya Patnaik and Palteru Raju**

1-175/1 Near Govt School, Jodugullapalem, Vishalakshi Nagar, Visakhapatnam-530043. Mobile no: 8790963732



Innovative gift items made by candle wax for all types of gifting occasions, many types of candles to make ur smile bright. Pasupu Kunkuma gift packings for all types of Pooja's and functions




# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## బిసి రిజర్వేషన్లు పోడిగింపు

శుభవార్త! వెనుకబడిన తరగతి రిజర్వేషన్లను 10 సంవత్సరాల పాటు మరింత పొడిగించారు. ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి, 19-05-2021 నాటి G.O.MS.No.3 చూడండి. సేవలు మరియు విద్యా సంస్థలలో రిజర్వేషన్లకు సంబంధించి రాయితీలు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సామాజిక మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతుల జాబితాలో ఉన్నాయి.

## A P ప్రభుత్వానికి AISKA ధన్యవాదాలు

వెనుకబడిన తరగతి రిజర్వేషన్లను 2031 వరకు పదేళ్ల పాటు పొడిగించినందుకు అఖిల భారత శిష్టకరణం సంఘం (ఐస్కా) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది.

శిష్టకరణం అసోసియేషన్ అధ్యక్షుడు శిష్ట ప్రతిభ ఎడిటర్, మాజీ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ శ్రీ డి. సత్యమూర్తి ఈ విషయాన్ని ప్రకటించారు

## రాజారాం మెహన్ రాయ్ జన్మదినోత్సవం జరుపుకున్న శ్రీదేవి ట్రస్ట్

శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంచు మించు గా 350 సంవత్సరాలు క్రితం 1772 , మే, 22 న జన్మించిన శ్రీ రాజారాం మెహన్ రాయ్ గారు జన్మదినం జరపడం జరిగింది.

స్త్రీలు కోసం , స్త్రీల హక్కుల కోసం పోరాడిన యోధుడు రాయ్. సతిగమనాన్ని , అడ్డుకున్న ధీరుడు రాజారామ్ మెహన్ రాయ్. బాల్య వివాహాలను అరికట్టడానికి పోరాడిన వీరుడు రాజారామ్ మెహన్ రాయ్. ప్రతి స్త్రీ పూజించవలసిన వ్యక్తి రాయ్. అందుకే ఇంతవరకు ఎవ్వరూ చేశారో లేదో తెలియదు కానీ, ఒక స్త్రీగా కీర్తి పట్నాయక్ గారు తమ సంస్థ తరుపున సంస్థ సభ్యులందరితో కలిసి అతని చిత్ర పఠం కి పూల మాల వేసి జ్యోతి వెలిగించారు, ఇలాంటి కరోనా సమయంలో కూడా నిబంధనలు పాటిస్తూ, రాజారామ్ మెహన్ రాయ్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వచ్చిన స్త్రీ లకు స్వీట్, మామిడి పండ్లు పంపిణీ చేయడం జరిగింది.




వాణిజ్య ప్రకటనలు












# సౌభ్రాతృత్వ పుట —రాజాం

## రాజాం శిష్ట కరణ సంఘాన్ని కొనియాడుతున్న అభిమానులు

రాజాం శిష్టకరణ సంఘానికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సంఘం ద్వారా చేపడుతున్న సంక్షేమ పథకాలను తెలుసుకొని రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు రాజం సంఘానికి సలామ్ చేస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న శిష్టకరణాలను ఆదుకునే పథకాలు పై ఆరా తీస్తున్నారు. ఆ పథకాలు ఏవిధంగా అమలు చేస్తున్నారు, అందుకు అయ్యే నిధులు ఏవిధంగా సమకూర్చుతున్నారనే విషయాలు స్వయంగా ఫోన్ చేసి తెలుసుకుంటున్నారు. రాజాం శిష్టకరణ సంఘం అమలు చేస్తున్న పథకాలను తమ సంఘంద్వారా కూడా అమలు చేసి తమ ప్రాంత శిష్టకరణాలకు ఆదుకునేందుకు ఉప క్రమిస్తున్నారు.

వినూత్న రీతిలో అమలు చేస్తున్న పథకాలను తెలుసుకొని రాజాం సంఘ క్యావర్గ సభ్యులకు, శాస్వత సభ్యులకు, సాధారణ సభ్యులకు రాష్ట్రంలో వివిధ శిష్టకరణ సంఘాల కార్యవర్గాల సభ్యులు అభినందిస్తున్నారు.

రాజాం సంఘానికి అనతి కాలంలోనే ఇంతటి పేరు రావడానికి అను నిత్యం కృషిచేస్తున్న సంఘ శాస్విత కన్వీనర్ శ్రీ పక్కి అప్పలదాస్ గారు, ఉపాధ్యక్షులు, అమృతకలశం కన్వీనర్ శ్రీ పక్కి నాగేంద్రరావు గారు, గౌరవ అధ్యక్షులు శ్రీ బలివాడ వెంకట సూర్యనారాయణ గారు, శ్రీ కొర్లాం సత్యారావు గారు , శ్రీ డి.ఆర్. కిషోర్ గార్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. అదే విధంగా సహాయ కారులుగా సంఘ అధ్యక్షులు శ్రీ ఉరిటి శశి భూషణరావు గారు, సంఘ కార్యదర్శి శ్రీ లోచర్ల గణపతి గారు, సంఘ సహాయ కార్యదర్శి శ్రీ వాడాడ రాజశేఖర్ గారు, శ్రీ డి. జి. ప్రసాద్ గారు, శ్రీ బలివాడ చంద్రమౌళి (బలివాడ శ్రీను) గారు, శ్రీ ఆర్‌సిహైచ్ జయదేవ్ గారు, శ్రీ కరకవలస కొండల రావు గారు, శ్రీ అల్లెన నత్యా రావు గారు, శ్రీ వక్కి వ్రమోదరావు గారు, వి.ఆర్.ఒ. శ్రీ అనంతపట్నాయకుని శ్రీను గారు, ఉపాధ్యక్షులు శ్రీ ఉరిటి జగదీశ్వరరావు గారు, శ్రీ కల్లేపల్లి శ్రీనివాసరావు గారు, యువజన విభాగ అధ్యక్షులు శ్రీ వప్పంగి నాగేంద్ర గారు, కార్యదర్శి పక్కి రమేష్ పట్నాయక్ గారు, కుప్పిలి రమేష్ గారు, కె. మధుసూధనరావు గారు, యు. రాజేష్ గారు, మహిళా విభాగ అధ్యక్షులు శ్రీమతి పక్కి హేమలత గారి సహకారంతో సంఘంద్వారా పథకాలు అమలు చేస్తున్నారు.

### సంఘ సంక్షేమ పథకాలు

1) **అమృతకలశం:** ఆర్థికంగా వెనుకబడిన వారికి ప్రతీ నెలా బియ్యం తో పాటు నిత్యవరస సరకులు అందించే పథకం.

2) **ఆడపడుచు పెళ్లి కానుక:** ఆర్థికంగా వెనుకబడిన కుటుంబంలో ఆడపిల్లలకు పెళ్లి చేసే సమయంలో వారి వివాహానికి ఆర్థిక సాయం అందించే పథకం.

3) **సరస్వతీ నమస్తుభ్యం:** ఆర్థికంగా వెనుకబడిన కుటుంబంలో చవుకుంటున్న పిల్లలకు వారి విద్యాభివృద్ధికి ఆర్థికంగా చేయూత పథకం.

4) **ఆరోగ్యమస్తు:** ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల్లో ఆరోగ్య సమస్య ఎదురైతే వారికి ఆర్థికంగా చేయూత పథకం.

5) **సంక్రాంతి కానుక:** సంక్రాంతి సమయంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల ఆడపడుచులకు చీరలు బహూకరణ పథకం.

6) **నారాయణ సేవ:** ఆర్థికంగా వెనుకబడిన కుటుంబంలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలకు , ఖర్మ కాండలకు ఆర్థిక సాయం అందించే పథకం.

**ప్రతిపాదనలో ఉన్న పథకాలు :**

1) సొసైటీ ఏర్పాటు.

2) ఇళ్లులేని కుటుంబాలకు ఇళ్లు మంజూరు

3) వృద్ధాశ్రమం ఏర్పాటు.

4) అవసరమైనవారికి రూ. 10 లక్షల వరకు పిఎంజెపై కింద రుణాలు మంజూరు.

## సాయం కావాలా ... మేమున్నాం

కరోనా వ్యాధి సోకిన కుటుంబాలకు రాజాం శిష్టకరణ నంఘం మరో కొత్త పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. కరోనా వ్యాధి సోకిన కుటుంబీకులకు వారికి అవసరమైన సరకులు అందించేందుకు "హెల్ప్‌టీమ్"ఏర్పాటు చేసింది.

మార్కెట్‌కు వెళ్లలేనివారికి సహాయం అందించాలన్న ఉద్దేశ్యంతో వారికి అవనరమైన వస్తువులు అందించాలని భావించి 10 మందితో ఓ టీమ్ ఏర్పాటు చేసారు. మందులు, కూరగాయలు, పళ్ళు, నిత్యవసర వస్తువులు, మంచినీరు ఇతరత్రా సరకులు అందించే విధంగా నంఘానికి చెందిన కొంత మంది వ్యక్తులు ముందుకొచ్చారు. రాజాం నంఘ యువజన కార్యదర్శి శ్రీ పక్కి రమేష్ వట్నాయక్ గారు, పిఆర్ఒ శ్రీ ఎ. పి. శ్రీను , రాజాం నవ్యా నగర్ కు చెందిన శ్రీ శేషగిరి గారు, డోలపేటకు చెందిన శ్రీ వాండ్రంగి క్రిష్ణదాన్ గారు సహాయం చేసేందుకు అడుగు ముందుకు వేసారు. ఇంకా మరికొంతమంది ఈ టీమ్‌లో చేరనున్నారు.

కరోనావల్ల ఆర్థికంగా ఇబ్బందులు వడుతున్న వారికి కూడా నంఘం ద్వారా సహాయవడాలని నిర్ణయించారు. ఇందుకు ఆర్థికంగా చేయూత అందించేందుకు శేషగిరి రావు గారు, ఎల్ఐసి శ్రీనివాన్ గారు, శ్రీనివాన్ చథ్రవర్తిగారు, శ్రీమతి భువనేశ్వరి దేవిగారు, శ్రీ వక్కి శ్రీనివానరావు గారు ముందుకొచ్చారు. రోగ బారిన వడి ఆర్థికంగా ఇబ్బందులు వడుతున్న కుటుంబాలకు దాతలు అందించిన డుబ్బులతో నిత్యవనర వస్తువులు, కూరగాయలు, మందులు అందించనున్నారు.

కాగా ఆర్థిక స్థోమత ఉండి నరకులు తెచ్చుకోలేనివారికి కూడా ఈ టీమ్ నవాయవడనుంది. వారు డబ్బులు చెల్లిస్తే వారికి ఏమికావాలనేది వెనువెంటనే అందించే విధంగా ఈ టీమ్ వ్యవహరించనుంది.

ఈ టీమ్‌ద్వారా సహాయం కావాలనుకునే వారు సంఘ ఉపాద్యక్షులు, అమృత కలశం కన్వీనర్ శ్రీ వక్కి నాగేంద్రరావు గారి నెంబర్ 6281298741 ను గాని, నంఘ కార్యదర్శి శ్రీ లోచర్ల గణవతి నెంబర్ 9533278082 ను గాని నంప్రదించ గలరు.

## రాజాం సంఘ కార్యవర్గం

**అధ్యక్షులు**
ఉరిటి శశిభూషణరావు

**ప్రధాన కార్యదర్శి**
లోచర్ల గణపతి

**కోశాధికారి**
కుప్పిలి బాబూరమేష్

**ఉపాధ్యక్షులు**
పక్కి నాగేంద్ర
ఉరిటి జగదీశ్వరరావు
కళ్లేపల్లి శ్రీనివాసరావు

**సహాయ కార్యదర్శులు**
వి. రాజశేఖర్
డి. జి. ప్రసాద్

**యువజన అధ్యక్షులు**
వి.నాగేంద్రరావు

**కార్యదర్శి**
పి. రమేష్ పట్నాయక్

**కన్వనర్లు**
కె. రమేష్
కె. మధుసూధనరావు
యు. రాజేష్

**శాస్విత కన్వీనర్**
పక్కి అప్పలదాస్

**గౌరవ అధ్యక్షులు**
బి.వి. సూర్యనారాయణ
కె. సత్యారావు
డి.ఆర్. కిషోర్

**లీగల్ అడ్వైజర్లు**
కె. కొండలరావు
ఆర్‌సిహెచ్ జయదేవ్
ఎ. సత్యనారాయణ

**మహిళా అధ్యక్షులు**
పి. హేమలత

**సహాయకులు**
కోరాడ శిరీష
కె. కల్పవల్లి
కె. రాజ్యలక్ష్మి

**ఆడిటర్స్**
డి.ఆర్. కిషోర్
యు. యసోదన్
పి. ప్రహ్లాదరావు
బి. చంద్రమౌళి

**పి ఆర్ ఒ**
ఎ పి శ్రీను
అండ్
ఎగ్జిక్యూటివ్ మెంబర్లు

*గమనిక: ఈ పేజీలోని అన్ని విషయాలూ "రాజాం శిష్టకరణం సమాచార పత్రిక" యొక్క వివిధ సంచికలనుండి సేకరించ బడ్డాయి.*

# సౌభ్రాతృత్వ పుట —శిష్టకరణం యువత

## వినయపూర్వకమైన అభ్యర్థన

అందరికీ నమస్కారం. చాలా సంవత్సరాల క్రితం శిష్టకరణం సంఘంలో గౌరవ మర్యాదలు కలిగిన కులం.

మరి ఈనాడు నేను శిష్టకరణం అని చెప్పుకోలేని పరిస్థితుల్లో చాలామంది బతుకు బండిని, కూలి పనులు చేసుకుంటూ, చిన్న చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.

మనవారి బతుకుల్లో వెలుగు నింపడానికి మన కులంలో పదిమందికి సహాయం చేసే స్థాయిలో ఉన్నవారు. మంచి మంచి ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో రాణిస్తున్న వాళ్లు ఒక్కసారి మనను పెడితే ఒక సొసైటీ ఏర్పాటు చేసి మనవారికి సహాయం చేసే ఈ విధంగా ఫండ్ రైజ్ చేసి, మనవారి అవసరాలకు, ఉపాధి కల్పనకు వాడుకుంటే మంచిది.

షిరిడి వెళ్ళినప్పుడు, కాశీ వెళ్ళినప్పుడు, తిరుపతి వెళ్ళినప్పుడు ఇలా చాలా దేవాలయాల కి వెళ్ళినప్పుడు కులాల పేరు మీద సత్రాలు ఉండి అవి అన్నాన్ని ఆశ్రయాన్ని ఇస్తూ ఉన్నాయి. కానీ మన శిష్టకరణం కులం తరపున ఎక్కడ ఏ సత్రం దేవాలయ ప్రాంగణంలో కానీ కనీసం పరిసరాల్లో కూడా లేదు. అవి ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేద్దాం.

నైపుణ్య శిక్షణ సంస్థలను ఏర్పాటు చేసి మన యువత కి వివిధ వృత్తులు, ఉద్యోగాలు కోసం శిక్షణ ఇవ్వడం.

జిల్లాకు ఒకటి చొప్పున కమ్యూనిటీ హాల్, ఒక ఆరోగ్య కేంద్రం, ఒక సూపర్ బజార్, ఈ విధంగా మనం ఏర్పాటు చేయగలిగితే.

మన కులం వారు కుల సంఘాల పట్ల, కులం పట్ల అంకితభావంతో పని చేసేవాళ్ళు ఇందులో చేరి ఉద్యోగులుగా సేవ చేయగలుగుతారు. అడ్మినిస్ట్రేషన్ సైడ్ కూడా కొంత మందికి ఉపాధి కలుగుతుంది.

ఈ విధంగా మనం ఒక చక్కని ప్రణాళిక వేసుకొని మొదట కొన్ని జిల్లాలను ఈ పథకానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఈ కార్యాచరణ రూపొందించ గలిగితే మన కులంలో పుట్టినందుకు ప్రతి ఒక్కరూ గర్విస్తూ ఆనందంగా నేను శిష్టకరణం అని చెప్పగలుగుతారు. పదిమందికి ఆదర్శంగా నిలుస్తారు.

ఈ కరోణ మహమ్మారి పోయిన తర్వాత అందరం ఆమోదయోగ్యం అయిన ప్రాంతంలో, అందరికీ అనుకూలమైన సమయం లో మీటింగ్ పెట్టుకుని, పెద్దలు సలహాలు సూచనలు తీసుకుందాం.

ఇప్పటివరకు సంఘాలలో కులం కోసం ఎంతో కష్టపడి పనిచేసిన వారి సూచనలు తీసుకుంటూ వారి ద్వారా ఆయా జిల్లాలలో కమిటీని ఏర్పాటు చేద్దాం.

మంచి పనికి శ్రీకారం చుడదాం. ఎవరికి తోచిన విధంగా ఉడతాభక్తిగా వారి సేవలను అందించవచ్చు. వాలంటీర్లు గా వచ్చిన వాళ్ళు, సేవా తత్పరులు ముందుకు రావాలని ఆకాంక్షిస్తూ...

మీ

మానాపురం సురేష్ కుమార్

## శిష్టకరణం యువత ప్రకటనలు

కరోణ మహమ్మారి సృష్టించిన ప్రళయంలో ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన వారు కొందరైతే. చేతికి అంది వచ్చిన పిల్లలను కోల్పోయిన వారు కొందరు.

ఇలా ఎన్నో కుటుంబాలు మానసికంగా చితికిపోయి ఉన్నాయి. అలాంటివారికి మేము మీకు సపోర్ట్ గా ఉన్నాము, మేము మీ కుటుంబ సభ్యుల మే అన్న భరోసా ఇవ్వడానికి శిష్టకరణం యువత... ఈ కరోనా ప్రభావం కాస్త తగ్గుముఖం పట్టిన తర్వాత ఇంటింటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వడానికి మేం ప్రయత్నించ బోతున్నాము.

అతి త్వరలో శిష్టకరణం యువత మహిళా విభాగం ప్రారంభం.

శిష్టకరణం యువత ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా అతి త్వరలోనే బెహరా శ్రీలత గారి ఆధ్వర్యంలో శిష్టకరణంయువత మహిళా విభాగాన్ని ప్రారంభిస్తున్నాము

శిష్టకరణం యువత న్యాయ విభాగము

మన కుటుంబంలో లో లో ఎంతోమంది న్యాయకోవిదులు ఉన్నారు. అందులో ముఖ్యంగా చిరంజీవి గారు రఘుపాత్రుని శ్రీనివాస్ గారు మొదలైన వారితో శిష్టకరణం యువత న్యాయ విభాగాన్ని త్వరలోనే ప్రారంభిస్తున్నాము.

మన కుటుంబంలో న్యాయ సలహాలు, కోర్టు తగాదాలకు పరిష్కార మార్గాలు మొదలైన సలహాలను ఉచితంగా అందిస్తాము.

## ఒక విజ్ఞప్తి

మనలో ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటుతనం తో ఉన్నవారిని గుర్తించి వారికి తగిన సహాయం చేయడం, సహాయం అందించే వారిని వెతికి వారి ద్వారా లబ్ధి చేకూర్చడం. సనాతనంగా వస్తున్న మన కుల ఆచారాలు సాంప్రదాయాలు వ్రతాలు నోములు, పెళ్లి పేరంటాలు, అన్ని పద్ధతులను రేపటి తరానికి వారసత్వంగా అందించడమే లక్ష్యంగా శిష్టకరణం యువత గ్రూప్ క్రియేట్ చేయబడింది.

ఇందులో లోపల 18 నుంచి 25 30 సంవత్సరాల యువతీ యువకులను తీర్చిదిద్దడానికి నిర్దేశించబడింది.

దయచేసి ఈ గ్రూపులో కొనసాగండి. కారణాలు చెప్పకుండా గ్రూప్ లోంచి లెఫ్ట్ అయిపోతే మా ఉద్దేశం మా లక్ష్యం మీ వరకు చేరదు... మీకే చేరకపోతే... మీ పిల్లలకు, రాబోయే తరాలకు ఏం అందించగలుగుతారు.

సభ్యత్వ రుసుము, నెలవారీ చందా ఇవ్వాలి అనుకున్న వాళ్లు మాత్రమే ఇవ్వండి. ఇది డబ్బులు కోసం ఏర్పాటు చేసిన గ్రూపు కాదు. కేవలం మన కులం వారికి, తోటివారికి చేతనైన సహాయం చేయడానికి శిష్టకరణం యువత ఏర్పడింది. దీన్ని బలపడానికి అన్ని వయసుల వారు కావాలి. అందువల్ల దయచేసి మన అనుకునే ప్రతి ఒక్కరిని ఈ శిష్టకరణం యువతలో చేర్చే విధంగా మాకు సహకరించండి. ప్రతి సంఘం సేవ చేయాలన్న... మనుగడ సాగించాలన్న.... డబ్బు కూడా అవసరమే. అందువలన ఆర్థికంగా బలంగా ఉన్న వాళ్ళు సంఘానికి విరాళం ఇచ్చి సహకరించండి. మిగిలిన వాళ్ళు మంచి మంచి సలహాలు, మన కుటుంబాలకు సంబంధించిన వివరాలు, ఆచార సంప్రదాయాలు మీకు తెలిసినవి మాకు తెలియజేయండి.

వాణిజ్య ప్రకటనలు






# సౌభ్రాతృత్వ పుట —యువ సేన

## ఆనందయ్య వైద్యానికి మద్దతు

మే 5, 2021 న కరణం మరియు శిష్టకరణం యువసేన తరపున అవిలాల శ్రీధర్ కృష్ణ పట్నం గ్రామంలో కరోనాకు ఆయుర్వేద మందు ఆనందయ్య దగ్గర దొరుకుతుంది, అది కొన్ని ఆంక్షలు చేత నిలపబడింది అని యువసేన సభ్యులు ఏడుకొండలు వలన తెలుసుకుని తిరుపతి నుంచి కృష్ణపట్నం చేరుకుని అక్కడ విషయాలన్నీ మన సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

మన వారు అక్కడ 300 కుటుంబాలు ఉన్నారు ఆ కుటుంబాలలో 250 కుటుంబాలు ఆ మందు తీసుకొని చాలా ధైర్యంగా ఉన్నారని మరియు ఆనందయ్య లాభాపేక్ష లేకుండా కరోనా రోగాన్ని సైతం నయం చేసే విధంగాసేవ చేస్తూ ఉంటే ఆయన పైన ఆంక్షలు పెట్టి ఆ కార్యక్రమాన్ని నిలిపివేశారు అని విన్నవించారు.



అందుకు స్పందించి మనమందరం యువసేన తరపున మన కులస్తులు అందరూ కూడా ఆయనకు సంపూర్ణ మద్దతు తెలిపి ఒకవేళ ప్రభుత్వం అనుమతించిన వెంటనే అది ప్రారంభిస్తే అక్కడ మనం కూడా సేవ చేస్తామని ఆయనకి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏడుకొండలు గారు శ్రీనివాసులు గారు వెంకట సుబ్బయ్య గారు మునేంద్ర గారూ మిగతా మన కారణం శిష్టకరణం సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## కోవిడ్-19 టాస్క్ ఫోర్స్

కోవిడ్-19 తిరుపతి టాస్క్ ఫోర్స్ మొదటి కార్యక్రమము, 22వ తేదీ న గవర్నమెంట్ హాస్పటల్ నందు నిర్వహించారు. కోవిడ్ వారియర్స్ అయినటువంటి వైద్యులకు, వైద్య సిబ్బందికి, పారామెడికల్ సిబ్బంది కి, కావలసినటువంటి మెడికల్ పి పి కిట్లు, శానిటైజర్, మాస్కులు, గ్లౌజ్స్ రుయా హాస్పిటల్ సూపరింటెండెంట్ భారతి గారికి, ఈ ఫోర్స్ గౌరవాధ్యక్షులు తిరుపతి శాసనసభ్యులు శ్రీ భూమన.కరుణాకర్ రెడ్డి గారు అంద జేశారు.

ఈ కార్యక్రమానికి రుష్ ఆసుపత్రి అధిపతి సి. సుబ్రమణ్యం గారు, ముని సుబ్రమణ్యం గారు, ఇస్కాన్ లీలా మనోహర్ దాస్ గారు, డాక్టర్ శ్రీహరి గారు, మునిరత్నం గారు, ఘోస్ గారు, మరియు రుయా సిబ్బంది హాజరయ్యారు.




## మునేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట



ఈరోజు తిప్పి నాయుడు పల్లె గ్రామం నందు కరణం వారి తోపులో కొత్తగా శ్రీ మునేశ్వర స్వామి ఆలయం నిర్మించి ఈ రోజు విగ్రహ ప్రతిష్ట జరిగినది.ఈ విగ్రహ ప్రతిష్ఠ కరణం సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తాండవ మూర్తి గారి చేతుల మీదుగా జరిగింది.ఈరోజు ఉదయం వినాయకుడు మరియు మునేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు అభిషేకం మరియు హోమం మరియు చెట్లు నాటే కార్యక్రమం కూడా చేపట్టారు.ఈ కార్యక్రమంలో కరణం సంఘం రాష్ట్ర కార్యదర్శి రమణగారు మరియు రాష్ట్ర కోశాధికారి అవిలాలశ్రీధర్ గారు పాల్గొన్నారు.

## చైల్డ్ హోమ్ కు మాస్కులు వగైరా



16-05-2021 వ తేదీ నాడు కరణం మరియు శిష్టకరణం యువసేన ఆధ్వర్యంలో చైల్డ్ హోమ్ లో ఉన్న పిల్లలకు మాస్కులు, శానిటైజర్ లు, మరియు మెడిసిన్ అవసరం అని తెలుసుకుని, అవిలాల శ్రీధర్ గారు వారి మిత్రులు హేమచంద్ర గారి సహకారంతో అవన్నీ కూడా ఆ పిల్లలకు అందజేయడం జరిగినది.

వాణిజ్య ప్రకటనలు

ఆన్‌లైన్ ట్యూషన్లు ప్రైమరీ నుంచి 7వ తరగతి వరకు



కరకవలస సంతోష్ సాగర్ కుమార్
బి.ఎ., బి.ఎడ్.(చేస్తున్నారు)
ఆమదాలవలస శ్రీకాకుళం
9640284252

వ్యక్తిత్వ అభివృద్ధి, ధ్యానం (మెడిటేషన్) ఆధ్యాత్మిక ప్రసంగాలు



బలదారి నాగశ్రీ
ఎమ్.ఎ. (ఎడ్), ఎమ్.ఎ., బి.ఎడ్., డి.సి.ఎ., సి.కె.డి.
baladarinagasri@gmail. com
7842880978

ఆన్‌లైన్ తరగతులు ఆర్థిక శాస్త్రం ఐపిఈ (ఇంటర్)



పట్నాయకుని మోహన్ రావు
ఎమ్.ఎ., బి.ఎడ్. (ఎకనామిక్స్)
జూనియర్ లెక్చరర్ ఇన్ ఎకనామిక్స్
7013697282

# సౌభ్రాతృత్వ పుట —పశ్చిమ బెంగాల్

## లేనివారి కుటుంబాలకు సహాయం

దాతలు అనంతపత్నాయికుని ఉమేష్, సాహిని శేఖర్ పట్నాయక్, జగ్గుమహంతి రామకృష్ణ, కంటు మంత్రి శివ ప్రసాద్, ఎస్ కె మహంతి s/o లేటు వి డి కె మహంతి, కంటుమంత్రి ప్రసాద్ (లంబు), పట్నాయుకుని గిరి పట్నాయక్, మంత్రి నరసింహ మూర్తి, మంత్రి విశాల్, మంత్రి సుభాష్ శేఖర్, శ్రీమతి జెగ్గు మంత్రి హైమావతి, శ్రీమతి కృష్ణ మహంతి విజయ్ కుమార్ & రూప కృష్ణ, మంత్రి బాల గంగాధర్ & మంత్రి శిరీష, శ్రీమతి డబ్బీరు అనురాద మరియు జగ్గుమహంతి ఉమామహేశ్వర రావు గారు తో సహా మన ఖరగ్ పూర్ శిష్ట కరణ సమాజములో ప్రముఖులు అయినటువంటి లేటు కాంతారావు పట్నాయక్ గారి కుమారుడు శ్రీ అనంత పట్నాయుకుని మని శంకర రావు పట్నాయక్ గారు రిటైర్డ్ రైల్వేస్ మరియు మాస్టర్ గారు ఈ టాస్క్ ఫోర్స్ టీమ్ కి అడ్వైసర్ గా మా అందరినీ ప్రోత్సా హిస్తూ మంత్రి బాలగంగాధర్ గారి లీడర్ షిప్ లో ఖరగ్ పూర్ శిష్ట కరణ అసోసియేషన్ కి వన్నె తెచ్చే విధంగా గతములో ఖరగ్ పూర్ శిష్ట కరణ అసోసియేషన్ 100 వంద సంవత్సరాలు 2020 లో పూర్తి సందర్భముగా దసరా ఉత్సవాలు, ఖరగ్ పూర్ లో స్థిరనివాస ముంటున్న శిష్టకరణ కుటుంబ సభ్యులతో పిక్నిక్ లు విజయవంతముగా చేసిన విషయం మీ అందరికీ విదితమే.

ఇప్పుడు 2021 ఖరగపూర్ కరోనా మహమ్మారి విజృంభిస్తున్న తరుణంలో, శిష్ట కరణ యూత్ మరియు టాస్క్ ఫోర్స్ టీమ్ సేవా దృక్పథం తో, ఖరగ్ పూర్ శిష్ట కరణ అసోసియేషన్ 101 వ సంవత్సరము లోకి అడుగు పెట్టిన శుభ తరుణంలో మరియొక్క మారు సేవ కార్యక్రమం చేపట్టారు. చేతి పనులు మరియు డైలీ వేజెస్ మీద టెంపరరీ ఉద్యోగాలు చేసుకుని కుటుంబం ని పోషించు కొనుట లాక్ డౌన్ ఆటంకం కావటం తో, ఈ నేపథ్యం లో మా దాతలు పెద్దమనసు తో టాస్క్ ఫోర్స్ టీమ్ తో చేతిలో చేయికలిపి మన సెలెక్ట్ చేసిన బీద కుటుంబాలకు, శనివారము అనగా 29-05-2021 న మన శిష్ట కరణ శ్రీ లక్ష్మి గణేశ ఆలయ ప్రాంగణము వేదిక గా న్యూ సెటిల్ మెంట్ ఆఫ్ ఖర గ్ పూర్ లో 16 మంది మన శిష్ట కుటుంబాలకు అపర దినుసులు, వెచ్చాలు అంద జేయడమయినది.

అయితే మా టాస్క్ ఫోర్స్ టీమ్ తీసుకున్న నిర్ణయం ప్రకారము పుచ్చుకున్న వారి పేరులు గుప్త ముగా ఉంచబడినవి. అయితే కొరోనా కారణముగా చాలామంది దాతలు ఎక్కువగా రద్దీ గణేశ మందిరం వద్ద కాకుండా తగు జాగ్రత్తలు పాటించి తమ యొక్క బాధ్యతని కొరోనా వ్యాప్తిని ఆరికట్టుటకు నడుము బిగించి తెర వెనుక పాత్ర పోషించు జరిగినది.

దాతలు తరువాత సేవలునందించిన వారు మణిపాత్రుని కుశు రాజ్, కుప్పిలి దామోదర్ పట్నాయక్, డబ్బీరు సన్యాసి, ఉద్దండ కామేష్, మంత్రి కిరణ్, శేఖరమంత్రి రమేష్, కంటుమంత్రి నగేష్ కుమార్, ఉరిటి తారక పట్నాయక్, మొదలగు వారు కూడా ఈ కార్యక్రమానికి వారి యొక్క పరిధిలో తగు విధముగా సహకరించినారు.




ఇందు మూలముగా మంత్రి బాలగంగాధర గారు పేరు పేరు నా విరాళ ములిచ్చిన దాతలు కు ధన్యవాదములు తెలిపినారు. అయితే విరాళాలను ఇంకా నెల వారీగా గా సేకరించి ఈ కరోనా మహమ్మారి ఉన్నకాలములో శిష్ట కరణ పేద కుటుంబాలకు ఆదుకోవలసిన అవసారాన్ని యుద్ధ ప్రాతపదికన అందరూ నడుము బిగించి అభివృద్ధి పథంలో ఐకమత్యం గా ముందుకు సాగుదాం అని వారి యొక్క అభిప్రాయాలు తెలియజేసినారు.

*- మంత్రి బాలగంగాదర్, కరస్పాండెంట్, వెస్ట్ బెంగాల్*








## సౌభ్రాతృత్వ పుట —ఛత్తీస్ గఢ్



# శిష్టకరణ బహుముఖప్రజ్ఞాశాలి

కొండవలస శ్రీనివాసరావు Retd Rly Sr. Gazet. Officer, రాయపూర్, సామాజిక సేవా రంగం, రచనారంగం, నాటక రంగాలలో, తెలుగు, హిందీలలో అపార అనుభవం కల వ్యక్తి.

అనేక అవార్డ్స్ వీరు అందుకున్నారు. బెస్ట్ అండ్ నాచురల్ యాక్టర్, హిందీ భాష అవార్డ్, ఆణిముత్యం మొదలైనవి.

అనేక ప్రోగ్రామ్స్ ఆర్గనైజర్ గా, కరణాల సంఘ ప్రెసిడెంట్ గా, AIPSKA లో convener, ఏరియా సోషల్ , స్పోర్ట్స్ secertary.. ఇలా... చాలా పదవులు చేపట్టారు. ప్రజల సమస్య ల పత్రాల ద్వారా పీఎం, సీఎం లెవెల్లో పోరాడారు.

స్పీకర్ ఆవిష్కరించిన వీరి నవలిక భగ్ననంది.. కథ ఆద్యంతము ఆసక్తి తో చదివింప చేస్తుంది. అనవసరపు వర్ణనలు లేకుండా కథనం సూటిగా సాగిపోతుంది. ఆ కాలం కథ అయిన ఈ కాలానికి అనుగుణంగా మార్చుకుని సినీ దర్శకులు సినిమాగా తీయవచ్చు. క్లాసికల్ లవ్ స్టోరీ అవుతుంది.



వీరు మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు, రచనలు కొనసాగించి శిష్టకరణం ప్రతిభ ను నాల్గు దిక్కులో వికాసింపచేయాలని లేఖ ఆకాక్షింది.








ఎస్ ఎన్ హెచ్ ఎస్ ఈఎం స్కూల్, రాయ్ పూర్, డీఈవో తో


ఎస్.ఇ. రైల్వే రాయ్ పూర్ పెన్షన్ సమాజ్


శ్రీ వినయ్ మిట్టల్ నుండి హిందీ భాషా పురస్కారం


'చిల్లర కొట్టు చిట్టెమ్మ' డ్రామా, 1974


'జాల్' హిందీ డ్రామా, 1972


అధ్యక్షులు, శిష్టకరణ సంఘ్, రాయ్ పూర్

*Advertisement*

**CLEAR TITLE**
Timely delivery without compromising on the quality of the project has been our strength.

**END-TO-END**
From identifying the right property, making a buying decision to home loans, we are here to help you in every step of the way.

**EXPERTS**
Get expert assistance and advice to make the right property investment.

**EXTENSIVE**
'We Get You Home' FASTER with close to a million properties to choose from.

URPROPERTYEXPERTS.COM
Connecting real people

# సౌభ్రాతృత్వ పుట —కలం స్నేహితులు

## శతాధిక కవి సమ్మేళనం

మన కలంస్నేహితులు-కళావేదిక బృందం ఆధ్వర్యంలో కొద్దిరోజులముందు, అతితక్కువ వ్యవధిలో కవులందరిని వారి కవితలను వీడియోరూపంలో పంపించమని చెప్పినదే తడవుగా తొలుత పదిమంది ముందుకువచ్చి పంపారు. అలా అలా ఆ లిస్టు పెరుగుతూ, ఇంతింతై వటుడింతై అన్నట్టు 108 మందితో శతాధిక కవుల జాబితాకు చేరింది. ఇంతమంది శిష్టకరణ కవులు సాహితీకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని జయప్రదం చేసారు.

ఈ సందర్భముగా శ్రీ బలివాడ సత్యరావు మాట్లాడుతూ అద్భుతమైన కార్యక్రమంలో అందరు బాగస్వాములై విజయవంతం చేసిన మన అడ్మిన్ కార్యవర్గానికి అలాగే శ్రీ డబ్బీరు గోవిందరావు మాష్టారు గారి కవిసమ్మేళనం నకు స్వాగతించిన గేయాలు అమోఘం అలాగే శ్రీ లక్ష్మణరావు (లాల్) గారికి, శ్రీ గౌరిప్రసాద్ గారికి, శ్రీ హరిబాబు గారికి, శ్రీ శేఖరమంత్రి ప్రభాకరరావు గారికి, శ్రీ భీమేశ్వరరావు గారికి తెలుపుతూ, పాల్గొన్న కవిమిత్రులకు కవియిత్రి సభ్యులు కు పేరు పేరున అబినందనలు ప్రత్యేకంగా మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, ఇదే ఉత్సాహం తో కొనసాగుతున్న సందర్భంలో తదపరి కార్యక్రమాలు ఇలాగే విజయవంతం చేస్తూ, మన కులం మన కలం మన గళం వినిపిస్తూ సాహితిప్రియులు గా ఒక కుటుంబం కావాలని ఆకాక్షిస్తున్నట్లు తెలిపారు.

శ్రీ గౌరిప్రసాద్ కరకవలస మాట్లాడుతూ, “కరణం కలం ఆయుధం, మేధా శక్తి ఫణం, సాహిత్యం కైరణం, పుట్టిందే మన కవి కులం, ఈరోజు జరిగింది శతాధిక కవిసమ్మేళనం. అత్యద్భుతంగా సాగిన వైనం. ప్రతి కవిసభ్యునకు ఉంది భాగం. అందరి కృషి ఫలితం ఈ సంతోషం, ద్వి వసంతాలులో 4శతాధిక సమ్మేళనాలు, ఎన్నో కళా వేదిక కార్యక్రమాలు, అన్నీ అంతర్జాలంలో నే అంతా సంతోషం సంబరాల్లో నేసత్యవంతుడి కృషి, గోవిందుడు సంధాన కర్త, సహచర బృంద చేయూత, ఇదే అత్యున్నత శిఖ రాలులో ఎగురుతున్న మన కలం స్నేహితుల కళావేదిక జెండా.. ఎగరాలి.. ఎగరాలి ఎల్లవేళలా, అందరి ఆశీస్సుల పవనాలతో, సంతోష సంబరాలు మునుముందు ఇంకెన్నో.. చూడాలి మనమందరం కనువిందుగా” అన్నారు.

*సంకలనం: కలం స్నేహితుడు జె. వి .చంద్రబాబు*













## చిత్రకవిత - సమకాలీన, భవిష్యత్తు చుక్కాని



చిత్ర కవితమహోత్సవంలో, ప్రస్తుతం మానవాళి ఎదుర్కొంటున్న ఆక్సిజన్ కొరత, ముందు తరాల మనుగడ ఇత్యాది విషయాలు ఒకే చిత్రంను సేకరించి చిత్ర కవిత నిర్వాహకులు శ్రీ గౌరిప్రసాద్ కరకవలస గారు ఆలోచింప చేశారు. ఇందులో అర్ధ శతాధిక (54) కవితలను మన శిష్ట కరణం కవులు పంపారు. అడ్మిన్స్, శ్రీ కరకవలస గౌరిప్రసాద్ గారు కవులందరికి ధన్యవాదములు తెలిపారు.

## అలరించిన వివిధ కార్యక్రమాలు

మే నెల కలం స్నేహితులు రసవత్తర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, మహమ్మారి నుంచి ఉపశమనం కలిగించారు.

అంతర్జాతీయ మాతృదినోత్సవం (9 మే) కవితల తో మన శిష్టకరణం మాతృమూర్తులకి మనవారు కవితారరూపము లో ధన్యవాదములు సమర్పించారు.

15 మే కలం స్నేహితుల సాంస్కృతిక కార్యక్రమంలో 54 సాహితీ, వివిధ రంగాల్లో కళాకారులు తమ, తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. తమ ఆత్మీయత ను చాటుకున్నారు.

21 మే రోజు (21 st, 21st week of year 2021) “నాకు నచ్చిన పాట” ను పోస్ట్ చేయమని శ్రీ డబ్బీరు గోవిందరావు గారు కోరగా 51 మంది మన సభ్యులు 117 పాటలు.. అందులోనూ ఆ పాత మధురాలు అందించి..చిన్నప్పటి తీపి గుర్తులు ను చాలా రోజుల తరువాత గుర్తుకు తెచ్చారు.

ఇవే కాక వివిధ కవితలు ప్రతి రోజు అలరించాయి.

ఈ సారి కవులు అనేక సమస్యాపూరకాలు, పద విన్యాసాలు పోస్ట్ చేసి మెదడు కు మేత అందించారు.

*సంకలన: జెవిసి బాబు.*

## నెల రోజులుగా నవ్వుతూ...

“పక...పకలు నవ్వులే.. నవ్వులు” గ్రూప్ ప్రారంభమై నెలరోజుల దాటిన సందర్భంగా, గ్రూప్ సభ్యులు అందరూ ఆనందపడుతూ, మంచి నవ్వుల స్నేహితుడంటూ, ఈ కాలమాన పరిస్తితులలో ప్రస్తుతం, మనసుకు మంచి టానిక్ లా ఉందని తెలియచేస్తూ ఈ గ్రూప్ ఇంకా అభివృద్ధి లో దిన దిన ప్రవర్ధమానమై వెలుగొందాలని సభ్యులందరూ నవ్వులతో తెలియచేసారు.

మంచి, మంచి జోకులతో గ్రూప్ని చూడగానే నవ్వించేవిదంగా చూసిన 5 ని॥లు అయినా పగలబడి నవ్వుకుంటున్నామని తెలియచేసిన సభ్యులందరికి గ్రూప్ వ్యస్థాపకుడు గౌరిప్రసాద్ కరకవలస ఆనందాన్ని వ్యక్తపరుస్తూ, కృతజ్ఞతలు తెలియచేస్తూ, తన సహచర అడ్మిన్ బృందానికి ధన్యవాదాములు తెలియచేస్తూ వారి సహాయ సహకారములతో గ్రూప్ని ఇంకా బాగా తీర్చి దిద్దుతామని తెలియ చేశారు. ఇందులో జోకులు చలోక్తులు, వ్యంగరచనలు, వ్యంగ కార్టూన్లు ఇందులో పోష్టుచేసి ఈ మానసిక ఒత్తిడి లో ఉన్న వారికి ఔషధం కావాలి అని ఆశాభావం వ్యక్తపరిచారు.




బలివాడ సత్యారావు గారు మాట్లాడుతూ, “నవ్వడం ఒక వరం, నవ్వించడం ఒక భోగం, నవ్వలేకపోవడం ఒక రోగం, నవ్వండి! నవ్వించండి! శుభాకాంక్షలు తో” అన్నారు

మనకి మాత్రమే ... నవ్వు నాలుగు విధాలా మేలు.

అభినందనలు తో....జె. వి చంద్రబాబు.

# సౌభ్రాతృత్వ పుట —బిజినెస్ మాన్



## మైక్రో, స్మాల్ మరియు మీడియం ఎంటర్ప్రైజెస్ (MSME లు) గురించి తెలుసుకోండి

MSME తయారీ మరియు సేవా పరిశ్రమలకు మాత్రమే వర్తిస్తుంది. వాణిజ్య సంస్థలు ఈ పథకం పరిధిలోకి రావు. MSME స్టార్టప్‌లకు సబ్సిడీలు మరియు ప్రయోజనాలతో కూడిన మద్దతు ఇవ్వడం. MSME కింద సంస్థ యొక్క రిజిస్ట్రేషన్ యాజమాన్యం, హిందూ అవిభక్త కుటుంబం, వ్యక్తుల సంఘం, సహకార సంఘం, భాగస్వామ్య సంస్థ, కంపెనీ లేదా అండర్ టేకింగ్

మొదలైన వాటికి తెరిచి ఉంటుంది.

| మైక్రో |
|---|
| ప్లాంట్ మరియు మెషినరీ లేదా పరికరాలలో పెట్టుబడి:<br>పెట్టుబడి 1 కోటి రూపాయలకు మరియు వార్షిక టర్నోవర్ 5 కోట్ల రూపాయలకు మించకూడదు |
| **స్మాల్** |
| ప్లాంట్ మరియు మెషినరీ లేదా పరికరాలలో పెట్టుబడి:<br>పెట్టుబడి 10 కోటి రూపాయలకు మరియు వార్షిక టర్నోవర్ 50కో ట్ల రూపాయలకు మించకూడదు |
| **మీడియం** |
| ప్లాంట్ మరియు మెషినరీ లేదా పరికరాలలో పెట్టుబడి:<br>పెట్టుబడి 50 కోటి రూపాయలకు మరియు వార్షిక టర్నోవర్ 250 కోట్ల రూపాయలకు మించకూడదు |

పాన్ కార్డ్ / ఆధార్ వివరాలను ఇవ్వడం ద్వారా ఏదైనా వ్యక్తి, యజమానిగా ఇప్పుడు తన సంస్థను ఆన్‌లైన్‌లో ఉదయం పోర్టల్‌లో MSME గా నమోదు చేసుకోవచ్చు. ఆధార్, పాన్ తప్పనిసరి. ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నప్పుడు, ఆధార్ కార్డుతో నమోదు చేసుకున్న మొబైల్‌కు OTP పంపబడుతుంది. టర్నోవర్ రూ .40 లక్షల పరిమితికి మించి ఉన్న సంస్థ మొదట జీఎస్టీ కింద, ఆపై ఎంఎస్ఎంఇగా నమోదు చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ ఫీజు లేదు. గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాల పారిశ్రామికీకరణకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అందువల్ల, MSME లలో అనధికారిక రంగం / అసంఘటిత రంగంలో నైపుణ్యం కలిగిన హస్తకళాకారులు, చేతివృత్తులవారు మరియు సంస్థలు ఉన్నాయి.

**MSME నమోదు యొక్క ప్రయోజనాలు**

MSME అభివృద్ధి చట్టం, 2006 క్రింద పేర్కొన్న వివిధ ప్రయోజనాలను నియంత్రిస్తుంది.

**అనుషంగిక రహిత రుణ సౌకర్యాలు & ప్రాధాన్యత రుణాలు:**

పేర్కొన్న బ్యాంకులు మరియు ఎన్‌బిఎఫ్‌సిలు బకాయి క్రెడిట్‌లో 20% మొత్తంలో అనుషంగిక రహిత రుణాలను అందించాలి. అదేవిధంగా, ఈక్విటీగా ఇన్ఫ్యూజ్ చేయగల రుణాలు కూడా అందించబడతాయి.

**MSME ల కోసం క్రెడిట్ లింక్డ్ క్యాపిటల్ సబ్సిడీలు:**

CLCS అనేది టెక్నో-ఆధారిత MSME లకు మార్కెట్లో నిలబడటానికి వారి వాడుకలో లేని సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేయడానికి ఒక ఎంపిక. 15% క్యాపిటల్ సబ్సిడీలో 15 లక్షలు సీలింగ్ కూడా ఉంది, ఇది బాగా స్థిరపడిన మరియు మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రేరేపించడానికి.

**క్రెడిట్ లింక్డ్ గ్యారెంటీ స్కీమ్:**

సూక్ష్మ మరియు చిన్న సంస్థలకు క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ పథకాన్ని అమలు చేయడానికి SIDBI క్రెడిట్ గ్యారంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజెస్ (సిజిటిఎంఎస్ఇ) అనే ట్రస్ట్ ను ఏర్పాటు చేసింది. ఈ పథకం వ్యక్తిగత ఎంఎస్ఎంఇలకు 50 లక్షల వరకు అనుషంగిక రహిత రుణాలను అనుమతిస్తుంది.

**రుణ తక్కువ వడ్డీ రేటు:**

MSME రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పొందిన తరువాత వ్యాపారాలు లేదా సంస్థలు ఓవర్‌డ్రాఫ్ట్ loan ణం మీద 1% ప్రయోజనం పొందవచ్చు మరియు GST- రిజిస్టర్డ్ MSME 2% వడ్డీ ఉపసంహరణను పొందవచ్చు.

**ISO ధృవీకరణ ఛార్జీలు రీయింబర్స్‌మెంట్:**

ISO 9000, ISO 14001, మరియు HACCP (హజార్డ్ అనాలిసిస్ అండ్ క్రిటికల్ కంట్రోల్ పాయింట్) ధృవపత్రాలను పొందటానికి చేసిన అన్ని ఖర్చుల నుండి MSME లకు సడలింపు ఇవ్వబడింది.

**MSME కోసం పొదిగే పథకం:**

ఇంక్యుబేషన్ పథకం కొత్త వినూత్న ఉత్పత్తుల సృష్టి కోసం వారి కొత్త వినూత్న ఆలోచనలను అభివృద్ధి చేయడంలో ఆవిష్కర్తలకు అవకాశాన్ని అందిస్తుంది. సహాయం యొక్క స్వభావం క్రింది విధంగా ఉంది:

- Scheme ఈ పథకం కింద ఒక ఆలోచనను అభివృద్ధి చేయడానికి మరియు పెంచడానికి 15 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించబడుతుంది.
- 1.00 Cr వరకు ఆర్థిక సహాయం. (బిజినెస్ ఇంక్యుబేటర్) BI లో ప్లాంట్ మరియు యంత్రాల సేకరణ మరియు సంస్థాపన కొరకు అందించబడుతుంది. ఇది BI యొక్క సాంకేతిక-సంబంధిత R&D కార్యకలాపాలను బలోపేతం చేస్తుంది.
- 1.00 Cr వరకు ఆర్థిక సహాయం. (హోస్ట్ ఇన్స్టిట్యూషన్) HI లు / BI లకు విత్తన మూలధన మద్దతు కోసం వారి ఆలోచనలను స్టార్ట్-అప్లుగా మార్చడానికి ప్రోత్సహించడానికి గ్రాంట్లుగా అందించబడుతుంది.

**ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు:**

సాంకేతిక కళాశాలలు వంటి సంస్థ యొక్క విద్యార్థి / పారిశ్రామికవేత్తలు, విశ్వవిద్యాలయాలు, ఇతర ప్రొఫెషనల్ కాలేజీలు / ఇన్స్టిట్యూట్స్, ఆర్ అండ్ డి ఇన్స్టిట్యూట్స్, సంబంధిత కార్యకలాపాలలో పాల్గొన్న ఎన్జిఓలు, డెవలప్మెంట్ కమిషనర్ల కార్యాలయం యొక్క ఇడిసిలు (ఎంఎస్ఎంఇ), ఎంఎస్ఎంఇ -డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్స్ / టెక్నాలజీ సెంటర్స్ (టిసిలు) జిల్లా పరిశ్రమల కేంద్రాలు లేదా ఏదైనా ఇన్స్టిట్యూట్ / ఆర్గనైజేషన్ ఆఫ్ సెంట్రల్ / స్టేట్ గవర్నమెంట్.

**MSME కోసం మార్కెట్ అభివృద్ధి సహాయ పథకం:**

ఈ పథకం కింద, కేంద్ర ప్రభుత్వం ధర మరియు కొనుగోలు ప్రాధాన్యత విధానాన్ని అనుసరిస్తుంది, ఇందులో ఎంఎస్ఎంఇ యూనిట్ల నుండి మాత్రమే 358 వస్తువులను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కొనుగోలు కోసం జాబితా చేస్తుంది. అవి MSME లచే తయారు చేయబడిన మరియు రిజర్వేషన్ పాలసీ పరిధిలోకి రాని ఆ ఉత్పత్తులకు కూడా మార్కెటింగ్ సహాయం వంటి అనేక మద్దతులు. ఇది కాకుండా భారత ప్రభుత్వ వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ నిర్వహించే ప్రభుత్వ ఇ-మార్కెట్ (GeM) వెబ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని ఎంఎస్ఎంఇలను ప్రోత్సహిస్తారు. ప్రభుత్వ సంస్థలు GeM (జెమ్)లో నమోదు చేసుకున్న సంస్థలతో ఎటువంటి కొనుగోలు విధానం లేకుండా నేరుగా కొనుగోలు ఆర్డర్లు ఇవ్వవచ్చు. GeM లో నమోదు చేసుకున్న ఎంఎస్ఎంఇ సంస్థల నుంచి కొంత శాతం కొనుగోలు బడ్జెట్‌ను నేరుగా కొనుగోలు చేయాలని ప్రభుత్వ సంస్థలకు, ప్రభుత్వ రంగానికి సూచనలు ఉన్నాయి.

**పేటెంట్ నమోదుపై సబ్సిడీ:**

MSME మంజూరు చేసిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ఉన్న ఎంటర్ప్రైజ్కు 50% కంటే ఎక్కువ రాయితీ ఇవ్వబడుతుంది.

**ఆలస్యం చెల్లింపులకు వ్యతిరేకంగా రక్షణ:**

కొన్ని సమయాల్లో, MSME లేదా చిన్న-స్థాయి పరిశ్రమల నుండి సేవలు లేదా ఉత్పత్తుల కొనుగోలుదారులు చెల్లింపును ఆలస్యం చేస్తారు. కొనుగోలుదారుల నుండి ఆలస్యంగా చెల్లింపులపై వడ్డీని వసూలు చేసే హక్కును ఇవ్వడం ద్వారా MSME మంత్రిత్వ శాఖ అటువంటి సంస్థలకు సహాయం చేస్తుంది. పరిష్కారం సయోధ్య మరియు మధ్యవర్తిత్వం ద్వారా జరుగుతుంది మరియు ఇది కనీస సమయంలో పరిష్కరించబడుతుంది.

**ఇన్నోవేటివ్ స్టార్టప్‌లకు 100% పన్ను మినహాయింపు:**

7 సంవత్సరాలలో 3 సంవత్సరంలో ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు - అనగా. ఏ ఆర్థిక సంవత్సరంలోనూ వార్షిక టర్నోవర్ రూ .25 కోట్లకు మించకుండా ఉంటే, ఏడు సంవత్సరాల బ్లాక్‌లో మూడేళ్ల కాలానికి లాభాలపై 100% పన్ను మినహాయింపు పొందటానికి స్టార్టప్‌లు అర్హులు.

**విద్యుత్ బిల్లులపై రాయితీలు:**

విద్యుత్ బిల్లుల్లో నమోదైన ఎంఎస్ఎంఇలకు ప్రభుత్వం ఉపశమనం కలిగించింది.

# వివాహ వేదిక



## Vivaha Vedika
## వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.



## భావి వధువులు

| | |
|---|---|
| పేరు | ఆమని |
| ఇంటిపేరు | ఉరిటి |
| తండ్రి పేరు | వి.రవి |
| గోత్రం | నాగంగిరస |
| పుట్టిన తేది | 21-Jun-1989 |
| నక్షత్రం | పూర్వాషాడ |
| ఎత్తు | 5 '5 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రభుత్వ సర్వీస్ CANARA BNK |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 6305736664, |

| | |
|---|---|
| పేరు | లిఖిత |
| ఇంటిపేరు | రఘుపాత్రుని |
| తండ్రి పేరు | ఆర్.భాస్కర్ రావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 3-Mar-1998 |
| నక్షత్రం | భరణి |
| ఎత్తు | 5 ' |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BCA |
| ఫోన్ నంబర్. | 9178147754 |

| | |
|---|---|
| పేరు | నిఖిత |
| ఇంటిపేరు | మంత్రి |
| తండ్రి పేరు | డా.ఎం.ధర్మ ప్రసాద్ రావు |
| గోత్రం | కౌండిన్యస |
| పుట్టిన తేది | 14-Dec-1989 |
| నక్షత్రం | రుద్ర |
| ఎత్తు | 5'4 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | న్యూయార్క్ |
| విద్యార్హత | MBBS |
| ఫోన్ నంబర్. | 9848198917; +15622109555 |

| | |
|---|---|
| పేరు | నిరుపమ |
| ఇంటిపేరు | రఘుపాత్రుని |
| తండ్రి పేరు | ఆర్.వెంకటేశ్వర్ రావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 5-May-1995 |
| నక్షత్రం | పునర్వసు |
| ఎత్తు | 5'3 " |
| రంగు | మంచి తెలుపు |
| వృత్తి | ప్రభుత్వ సర్వీస్ NRSA - INDIAN SPACE |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | B.SC |
| ఫోన్ నంబర్. | 9849471226 |

| | |
|---|---|
| పేరు | ప్రశాంతి |
| ఇంటిపేరు | పట్లపు |
| తండ్రి పేరు | పి.సత్యనారాయణ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 4-Jul-1992 |
| నక్షత్రం | పూర్వ ఫాల్గుని / పుబ్బా |
| ఎత్తు | 5'4 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి YASH TECNOLOGIES |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 9440031103; 9491635707 |

| | |
|---|---|
| పేరు | ప్రియహర్షిని |
| ఇంటిపేరు | చౌదరి |
| తండ్రి పేరు | సి.హెచ్.వెంకటరమణమూ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 13-Jul-1997 |
| నక్షత్రం | చిత్త |
| ఎత్తు | 5 '5 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి PHARMA |
| పనిచేసే స్థలం | అనకాపల్లి |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 9346891707 |

| | |
|---|---|
| పేరు | ప్రియాంక |
| ఇంటిపేరు | పట్నాయక్ |
| తండ్రి పేరు | శ్రీనివాస్ పట్నాయక్ |
| గోత్రం | కశ్యప |
| పుట్టిన తేది | 18-Mar-1995 |
| నక్షత్రం | హస్తా |
| ఎత్తు | 5 '4 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి TCS |
| పనిచేసే స్థలం | కోల్ కతా |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 9910041122; 9899665202 |

| | |
|---|---|
| పేరు | పూర్ణేద్ర శ్రీ వైష్ణవి దేవి |
| ఇంటిపేరు | దుర్గుమహంతి |
| తండ్రి పేరు | డి.తిరుపతి వెంకట |
| గోత్రం | కౌషిక |
| పుట్టిన తేది | 28-May-1996 |
| నక్షత్రం | హస్తా |
| ఎత్తు | 5 ' |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి WIPRO - TECH |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 9440974021; 8309812398 |

## మరిన్ని ప్రొఫైల్స్ కొరకు మన ఆన్ లైన్ వివాహ వేదిక చూడండి

లేఖలోని ఈ పేజీల్లో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరుగుతుంది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికి ఉద్దేశించబడింది. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు, దిగువ లింక్ ని సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

ఇంకా సమాచారానికి, సంప్రదించండి:
నరేష్ దశిమంత్రి - 96405 67625

## మాట్రిమోనియల్ బుక్ లెట్ విడుదల చేయనున్న ఒడిశా

సిస్టాకరణ్ అసోసియేషన్, భువనేశ్వర్, ఒడిషా, పూర్తి స్థాయి సైజు కలర్ ఫోటోలు మరియు పెళ్లి సమాచారం తో వధువులు మరియు పెండ్లికొడుకుల యొక్క పెద్ద డేటా బుక్ తయారు చేయడానికి మరియు దీనిని వివహ పరిచయ పత్రిక 2021 గా విడుదల చేయడానికి ఏర్పాట్లు చేస్తోంది. రిజిస్టర్ చేసుకున్న వారు పిడిఎఫ్ ఫైలును పొందుతారు, ఇది శీతల్ షష్టి, జూన్ 15, 2021నాడు విడుదల చేయబడుతుంది.

ఆసక్తి గల బంధువులు sistakaranbbs@gmail.com కు ఇమెయిల్ ద్వారా మాట్రిమోనియల్ డేటా మరియు పూర్తి సైజు ఇమేజ్ లను పంపాలి.

# వివాహ వేదిక



## భావి వరులు

| | |
|---|---|
| పేరు | ఆనంద్ |
| ఇంటిపేరు | కొట్టుగుమ్మడ |
| తండ్రి పేరు | కె.సుధాకర్ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 5-Apr-1992 |
| నక్షత్రం | భరణి |
| ఎత్తు | 5'9 " |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి IT-MNC |
| పనిచేసే స్థలం | చెన్నై |
| విద్యార్హత | BBM / BBA |
| ఫోన్ నంబర్. | 9676555703 |

| | |
|---|---|
| పేరు | గురునాథ్ రావు |
| ఇంటిపేరు | ఉధండరావు |
| తండ్రి పేరు | యు.లక్ష్మణ్ పట్నాయక్ |
| గోత్రం | నాగంగిరస |
| పుట్టిన తేది | 9-Jul-1982 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | 5 '7 " |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రభుత్వ సర్వీస్ ITBPF (INDO TIBETIAN |
| పనిచేసే స్థలం | రాయ్ బరేలీ |
| విద్యార్హత | బా |
| ఫోన్ నంబర్. | 9100867857; 7000184534; |

| | |
|---|---|
| పేరు | జ్యోతి వెంకట మహేష్ |
| ఇంటిపేరు | బగ్గాం |
| తండ్రి పేరు | బి.ప్రభాకర్ రావు |
| గోత్రం | ఆత్రేయ |
| పుట్టిన తేది | 23-Jan-1993 |
| నక్షత్రం | శ్రావణం |
| ఎత్తు | 5 '6 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి ATRIAL CONVERGENCE |
| పనిచేసే స్థలం | వైజాగ్ |
| విద్యార్హత | ME / M.TECH |
| ఫోన్ నంబర్. | 9959364374; 9491842017 |

| | |
|---|---|
| పేరు | కృష్ణమోహన్ పట్నాయక్ |
| ఇంటిపేరు | దామోదర పాత్రుని |
| తండ్రి పేరు | డి.నాగేశ్వర్ రావు |
| గోత్రం | గరుడాచల |
| పుట్టిన తేది | 27-Nov-1987 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | 5 '9 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి LIFE INSURANCE CO. |
| పనిచేసే స్థలం | వైజాగ్ |
| విద్యార్హత | MCA |
| ఫోన్ నంబర్. | 9100867857; 9959973539; |

| | |
|---|---|
| పేరు | లవసురేష్ కుమార్ |
| ఇంటిపేరు | కాశీమహంతి |
| తండ్రి పేరు | కె.ప్రసాద రావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 12-May-1983 |
| నక్షత్రం | భరణి |
| ఎత్తు | 5 '6 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి MARVEL INDIA LTD |
| పనిచేసే స్థలం | భువనేశ్వర్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 9100867857; 8309523318; |

| | |
|---|---|
| పేరు | మనోజ్ కుమార్ |
| ఇంటిపేరు | అప్పుమహంతి |
| తండ్రి పేరు | ఎ.వి.రమణరావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 28-Dec-1988 |
| నక్షత్రం | మాఘ |
| ఎత్తు | 5 '10 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | వ్యాపారం MAKERS OF SHAKERS" |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 8977513800; 9959554040 |

| | |
|---|---|
| పేరు | నవీన్ కుమార్ |
| ఇంటిపేరు | డప్పురు |
| తండ్రి పేరు | డి.రామకృష్ణారావు |
| గోత్రం | కశ్యప |
| పుట్టిన తేది | 6-Apr-1988 |
| నక్షత్రం | అనురాధ |
| ఎత్తు | 5 '9 " |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి HEALTH |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 32298 |

| | |
|---|---|
| పేరు | నిర్మల్ కుమార్ |
| ఇంటిపేరు | చంద్రమహంతి |
| తండ్రి పేరు | సి.హెచ్.లోకేశ్వర్ రావు |
| గోత్రం | కౌశిక |
| పుట్టిన తేది | 7-Jan-1991 |
| నక్షత్రం | అనురాధ |
| ఎత్తు | 5 '8 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి MEARSK-SHIPPING |
| పనిచేసే స్థలం | చెన్నై |
| విద్యార్హత | B.COM |
| ఫోన్ నంబర్. | 9441029877; 7735813638 |

| | |
|---|---|
| పేరు | వివేక్ |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | బి.శేషు పట్నాయక్ |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 26-Jul-1996 |
| నక్షత్రం | అనురాధ |
| ఎత్తు | 5 '5 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి IN PFIZER LTD |
| పనిచేసే స్థలం | వైజాగ్ |
| విద్యార్హత | B.SC |
| ఫోన్ నంబర్. | 9100867857; 8886274050; |

| | |
|---|---|
| పేరు | ప్రదీప్ కుమార్ |
| ఇంటిపేరు | రఘుపాత్రుని |
| తండ్రి పేరు | ఆర్.తిరుపతిరావు |
| గోత్రం | నాగేశ్వర్ |
| పుట్టిన తేది | 1-Nov-1990 |
| నక్షత్రం | రేవతి |
| ఎత్తు | 5 '7 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి WIPRO |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 6281371215 |

| | |
|---|---|
| పేరు | సాయికుమార్ |
| ఇంటిపేరు | దీప్తిమహంతి |
| తండ్రి పేరు | డి.సత్యనారాయణ |
| గోత్రం | నాగ్రుషి |
| పుట్టిన తేది | 3-Sep-1991 |
| నక్షత్రం | మృగశిర |
| ఎత్తు | 5 '8 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి APT POWER |
| పనిచేసే స్థలం | మిర్యాల్ గూడ |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 9951921821; 9441354014 |

| | |
|---|---|
| పేరు | వెంకట్ సిరాజ్ |
| ఇంటిపేరు | ఉరిటి |
| తండ్రి పేరు | ఆదినారాయణ |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 21-Sep-1991 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | 5'7 " |
| రంగు | మంచి తెలుపు |
| వృత్తి | సాఫ్ట్వేర్ ఇంజనీర్ |
| పనిచేసే స్థలం | కాలిఫోర్నియా., U.S.A |
| విద్యార్హత | B.TECH., IIT PATNA |
| ఫోన్ నంబర్. | 6300442556 |









# ప్రతిభాస్థలి

## ఔత్సాహిక కేక్ డిజైనర్ - అభిలాష కుప్పిలి

ఉత్సాహవంతమైన కేక్ డిజైనర్ , శ్రీమతి. అభిలాష కుప్పిలి, వయసు 34 సంవత్సరాలు, లెఫ్టినెంట్ కమాండర్ కిరణ్ కుప్పిలి భార్య, తన ఇద్దరు పిల్లలు హర్షి మరియు ప్రజ్వల్‌తో కలిసి చెన్నైలో నివసిస్తున్నారు. ఆమె పూణేకు చెందిన శ్రీ మోహన్ రావు కుప్పిలి & శ్రీమతి శశిరేఖ వారి కోడలు. షాడోల్ (ఎం.పి)కు చెందిన శ్రీ భాసురు కుందల్ రావు & శ్రీమతి నిర్మల వారి కుమార్తె. ఆమె విద్యా అర్హత బిటెక్ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ).

బేకింగ్ పట్ల ఆమెకున్న ఆసక్తితో శ్రీమతి అభిలాష తయారు చేసే ప్రత్యేకమైన డిజైనర్ కేక్‌లను చూడటం ఒక ఉత్తేజకరమైన అనుభవం. వాళ్ళ అమ్మ స్పాంజి కేకులు చేయడం చూసి చిన్నప్పుడే నేర్పు సంపాదించకోవడం జరిగింది. నెమ్మదిగా వాడుకలో జనాదరణ పొందిన ఫ్రెష్ క్రీమ్ కేకుల తయారీ వైపు మొగ్గు చూపి, బేకింగ్ లో నూతన ప్రక్రియల కోసం ఆమె అనేక యూట్యూబ్ ఛానెళ్లను అనుసరించారు. "బేకింగ్ నా అభిరుచిగా ఎలా మారిందో నాకు తెలియదు! ఇప్పుడు నేను ప్రతి సందర్భానికి ఒక కేక్ తయారు చేయడానికి ప్రయత్నిస్తున్నాను, అది నాకు ఎంతో ఆనందాన్ని మరియు సంతృప్తిని ఇస్తుంది " అని ఆమె అంటారు. బేకింగ్ లో పరిపూర్ణత సంపాదించిన తరువాత స్వంతంగా బేకరీని ప్రారంభించాలన్నది ఆమె కోరిక.



ఆమెకున్న అభిరుచితో మరింత నైపుణ్యం సంపాదించి, తన కలలను నిజం చేసుకోవాలని లేఖ' ఆశిస్తోంది.



ఆమె కుమార్తె పుట్టినరోజు కోసం బార్బీ బొమ్మ



వారి వార్షికోత్సవానికి మనోహరమైన పూల గుత్తి



సృజనాత్మక థ్రెడ్ ఐసింగ్ కేక్



రసవంతమైన చాక్లెట్ నురుగు కేక్



హోలీ ప్రత్యేకత - గులాబీ కమ్మదనపు తండై కేక్, రంగురంగుల తుంపర్లతో



చాక్లెట్ ట్రఫుల్, రుచికర గులాబీలతో



క్లాసిక్ బట్టర్ స్కాచ్



స్ట్రాబెర్రీ డిలైట్



తాజాగా కాల్చిన ఇంట్లో తయారు చేసిన బ్రెడ్



రుచికరమైన - రవ కేక్



అన్యమైన తాజా ఫల స్ట్రాబెర్రీ కేక్







బేకింగ్ నుండి సర్వింగ్ వరకు పిస్తా కేక్

# భువన కరణం

## ఆదివిష్ణు, హాస్య కథా నిధి (1939-2020)



హాస్య రచన లో తనకంటూ ఒక ప్రత్యేకమైన బాణీని మొదలు పెట్టి, సునిశితమైన హాస్యాన్ని ఆరు దశాబ్దాల పాటు తెలుగు వారికి అందించి, ప్రఖ్యాత నంది అవార్డుతో పాటు ఎన్నో పురస్కారాలను అందుకొన్న ఘనత కీర్తి శేషులు 'ఆదివిష్ణు' గారిది. తన మొదటి సినిమా 'బాల మిత్రుల కథ' ఒక సందేశాత్మక చిత్రమే అయినా, 'సుందరీ సుబ్బారావు', 'అహనా పెళ్ళంట', 'వివాహ భోజనంబు' వంటి హాస్య చిత్రాలు ఎన్నింటినో రచించిన ఆదివిష్ణు గారు, 1939 వినాయక చవితి నాడు లక్ష్మీనరసమ్మ, నాగయ్య దంపతులకు ఐదో సంతానంగా పుట్టారు. వినాయక చవితి నాడు పుట్టడంతో, 'విఘ్నేశ్వర రావు' అని నామకరణం చేసినా, 'ఆదివిష్ణు' అనే తన ఇంటిపేరునే 'కలం పేరు' గా చేసుకున్నారు.

'హాస్య నిధి' బిరుదాంకితులు కీ. శే. ఆదివిష్ణు గారు కూడా మన వారే కావడం, వారి గురించి యిక్కడ ప్రస్తావించడం మన అదృష్టం.

హై స్కూల్ లో చదువుకునే రోజుల్లోనే చిన్న చిన్న కథలు వ్రాయడం మొదలుపెట్టి బందరు హిందూ కళాశాలలో డిగ్రీ చదువుతూ 1959 నాటికి ఆదివిష్ణు కథా రచనలు చేయసాగారు. విద్యార్థి దశలోనే కళాశాల మరియు పరిషత్ నాటకాలలో నటుడిగా, దర్శకుడిగా రంగప్రవేశం చేసి, "అనంతం" అనే నాటకంలో నటించి ఉత్తమ నటునిగా బహుమతిని కూడా పొందారు.

1961లో ఆంధ్ర పత్రిక లో తాను వ్రాసిన 'అగ్గిబరాటా' ఒక ప్రముఖ వార పత్రికలో ప్రచురించబడిన మొట్టమొదటి కథగా నిలిచింది. ఆపై భారతి మాస పత్రిక (1962)లో 'తొలిమజిలి' ప్రచురణతో నవలా రంగం లోకి పిదప 'అరకురాణి' (1963)తో నాటక రచనకి శ్రీకారం చుట్టారు. మలి నాటకం మంచు తెర (1964)తో అటు నాటక రచయితగా, ఇటు కథా రచయితగా కూడా సుస్థిర స్థానం సంపాదించకొన్నారు. క్రమేణా సినిమాలకి కూడా రచనలు చేశారు.

60 ఏళ్లకు పైబడిన సుదీర్ఘ రచనా ప్రస్థానంలో ఎన్నో కథలు, నవలలు, నాటికలు, సినిమాలకు రచనలు చేయగా వాటిలో: ఉద్యోగం, సగటు మనిషి, కలెక్టరూ క్షమించు లాంటి కథలు; తొలి మజిలీ, మనిషి మిథ్య లాంటి నవలలు; మంచు తెర, సిద్ధార్థ లాంటి నాటకాలు; అహ నా పెళ్ళంట, వివాహ భోజనంబు వంటి చలన చిత్రాలు మచ్చుకి కొన్ని మాత్రమే.

కొన్ని రచనలు హిందీ, కన్నడ లాంటి ఇతర బాషాలలోకి కూడా అనువదించబడి అక్కడి పాఠకులని కూడా ఆకట్టుకున్నాయి.

ఆలిండియా రేడియోలో 1970 దశకం మధ్యలో చెణుకులు (సుమారు 5 నిమిషాల నిడివి) లాంటి చిట్టి హాస్య నాటికలు/ కథలు, 1980 దశకం ప్రారంభంలో మొట్టమొదటిసారిగా తెలుగులో ప్రియ పచ్చళ్ల వాణిజ్య ప్రచారం కోసం పురాణ కథలతో చేసిన రేడియో నాటికలు ఆరోజులలో వైవిధ్యమైన ప్రయోగాలు గా చెప్పుకోవచ్చు.

నిజ జీవితం లో తారసపడిన సంఘటనల ఆధారంగా హాస్యోక్తంగా వ్రాసిన వ్యాసాలు వెయ్యికి పైగా సరిగమలు పేరిట ఈనాడు దినపత్రిక లో ప్రచురితమైన పాఠకులకు గిలిగింతలు పెట్టాయి. సుమారు నలభై సినిమాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా రచనలు అందించారు.

దాదాపు అన్ని ప్రధాన తెలుగు పత్రికలలో పలు తన రచనలు బాహుమతులను గెలుచుకోవటం తో పాటు విమర్శకుల ప్రశంసలని కూడా పొందాయి.

1984 లో 'సుందరి సుబ్బారావు' చిత్రానికి ఉత్తమ స్క్రీన్ ప్లే రచయితగా రాష్ట్ర ప్రభుత్వ నంది పురస్కారం పొందారు.

1985 లో తన రచనా జీవిత రజతోత్సవం సందర్భంగా మయూర సాహిత్య సాంస్కృతిక సంస్థ నిర్వహించిన అభినందన సభలో, డా|| సి. నారాయణ రెడ్డి మరియు అక్కినేని నాగేశ్వర రావు గార్ల చేతుల మీదుగా 'హాస్యనిధి" అన్న బిరుదు పురస్కారం పొందారు.

2000 నంది నాటకోత్సవాలలో "కలలరాజ్యం" నాటకం ద్వితీయ ఉత్తమ ప్రదర్శనతో పాటు, ఉత్తమ హాస్య మరియు కేరక్టర్ నటుల పురస్కారాలను పొందినది.

ఆయన కలం నుండి జాలువారిన 'అహ నా పెళ్ళంట' చిత్రం, హాస్య చిత్రాల చరిత్రలో ఒక కొత్త ఒరవడిని సృష్టించింది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో APSRTC లో CPRO గా పనిచేసి 1998లో పదవీ విరమణ తరువాత రెండేళ్లపాటు



ఉషాకిరణ్ మూవీస్ సినిమా విభాగంలోనూ మరో నాలుగేళ్ల పాటు ప్రజాశక్తి దినపత్రికకు పలు శీర్షికలను నిర్వహించారు.

మన పురాణ గాథలలో వినాయకుని (పాత్ర) ద్వారా హాస్యం కలిగేది. అలానే వినాయక చవితి నాడు పుట్టిన విఘ్నేశ్వర రావు అలియాస్ ఆదివిష్ణు అనబడే ఈ వినాయకుడు తన హాస్య రచనల ద్వారా పాఠకులను నవ్విస్తూ సార్థక నామధేయుడైనాడు.

జనవరి 6, 2020 వైకుంఠ ఏకాదశి నాడు తన ఇష్ట దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధి చేరారు.

*సేకరణ: ఆదివిష్ణు కుటుంబ సభ్యులు*

వెబ్ సైట్: www.adivishnu.com

### ఎన్టీఆర్, చిరంజీవి, కోట శ్రీనివాస రావు, బ్రహ్మానందం గార్లతో ...









### కుటుంబ సభ్యులతో ...





# భువన కరణం

## “నటరాజు” కుప్పిలి వెంకటేశ్వరరావు

ఆ పేరు స్మరిస్తే చాలు ఇప్పటికీ నాటకరంగం పులకరించి పోతుంది. దాదాపు మూడు దశాబ్దాల పాటు తెలుగు నాటక రంగంలో ఒక ప్రభంజనంలా వెలిగి, వందల సంఖ్యలో నటీనటుల్ని తయారుచేసి, జీవితమే నాటకంగా, నాటకమే జీవితంగా సాగించిన నటచక్రవర్తి, స్వర్గీయ కుప్పిలి వెంకటేశ్వరరావుగారు 20, నవంబరు 1923న పశ్చిమగోదావరి జిల్లా, చాగల్లు గ్రామంలోని రైల్వే స్టేషన్లో యార్డులో పడివున్న ఒక పనికిరాని రైలు పెట్టెలో జన్మించారు.

శ్రీమతి సీతయ్యమ్మ, శ్రీ కుప్పిలి ప్రకాశరావులు జన్మ ఇచ్చిన తల్లిదండ్రులు.. 'ఆస్మా' వ్యాధి వారిని ఆక్రమించుకొని, ఆశ్రయించుకొని జీవితాంతము బాధించింది. అనారోగ్యంతో మాటలు సరిగా రాకుండానే బాల్యం గడిచిపోయింది. మాటలు పలకడం నేర్చే సరికి ఎనిమిదవ యేడు రానే వచ్చింది.

తండ్రి రైల్వేలో చిరు ఉద్యోగి... హైస్కూలు చదువులు పూర్తిచేసి కుటుంబ ఆర్థిక పరిస్థితుల వలన రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజిలో ఇంటర్మీడియట్ పూర్తి చేయలేకపోయారు. 1945లో దక్షిణ రైల్వేలో 'శ్రీకాళహస్తి' స్టేషనులో చిన్న ఉద్యోగంలో చేరారు. అదే సంవత్సరం లోనే వెంకటేశ్వరరావు గారికి శారదమ్మతో గారితో వివాహం జరిగింది. 1946లో బెజవాడ రైల్వే డివిజన్ ఆఫీసుకు బదిలీ అయి 1960 వరకు అక్కడే ఉండిపోయారు. మదరాసులో ఉన్నప్పుడు ప్రఖ్యాత దర్శక, నిర్మాతలు బి.ఎన్. రెడ్డి మరియు చక్రపాణి గారల అభిమానం పొందివున్నారు. బి.ఎన్. రెడ్డి గారే కె.వి.గోపాల స్వామినాయుడు గారికి, యూనివర్సిటీ డిపార్టుమెంట్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ కు వెంకటేశ్వరరావు గారిని స్టేజీ డైరెక్టరుగా తీసుకోమని సూచించారు. ఆ విధంగా 1961లో విశాఖపట్టణం ఆంధ్ర విశ్వవిద్యాలయం 'థియేటర్ ఆఫ్ ఆర్ట్స్ కు' ప్రప్రథమ స్టేజీ డైరెక్టరుగా నియామకం జరిగింది.

"నాటకం నా ఊపిరి, జీవితం తదుపరి" అన్న వెంకటేశ్వరరావు గారి ఊపిరిని సగం, చిన్నతనం నుండి బాధిస్తున్న 'ఆస్మా' పంచుకుంది.మిగిలిన ఆ సగం ఊపిరితో,అంతకు రెట్టింపయిన పట్టుదలతో,తనను క్రిందికి లాగే రోగాన్ని, తాను క్రిందపడితే తెగ సంతోషించే మనుషుల్ని తోసుకుంటూ,దూసుకుంటూ పరుగులమీద వెళ్లి, తెలుగు నాటకం మీద వినూత్న జ్యోతులు వెలిగించారు.. 'నటరాజు' అని ప్రజావాహిని చేత మనసారా పిలిపించుకొన్నారు.

వెంకటేశ్వరరావు గారికి 'నటన' అన్నది ఆయన రక్తంలోనే వుంది.చిన్నతనంలో పది, పదకొండు సంవత్సరాల వయసు లో బిచ్చగాని హావభావాలను అనుకరిస్తూ ఇంటిల్లపాదిని ఆకర్షించే వారు.వెంకటేశ్వరరావు గారిని నటుడిగా గుర్తించి రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీలో ఫిజిక్స్ లెక్చరర్ గా పనిచేసిన శ్రీ పింగళి వెంకటరామయ్య గారు 1945 లో ఆయన రాసిన 'కరణీకం'లో పాపయ్యశాస్త్రి పాత్ర ఇచ్చి ప్రోత్సాహించారు.వేసిన మొట్టమొదటి నాటకంలోనేఉత్తమ నటనకు వెంకటేశ్వరరావుగారు ప్రథమ బహుమతి అందుకొన్నారు.

1948లో విజయవాడలో రైల్వే ఉద్యోగంలో స్థిరపడ్డాక మనసా, వాచా నాటకరంగానికి అంకితమైపోయారు. ఎన్నో నాటికలు, నాటకాలు ప్రదర్శించారు. మరెన్నో బహుమతులు, బిరుదులను అందుకొన్నారు. వాటితో తృప్తి పడక దర్శకత్వం వహించి, నాటకాలను మథించి, నటనలో ప్రదర్శనలో అపూర్వమైన నూతన పోకడలు సృష్టించారు. నాటకాన్ని కట్టుదిట్టంగా రిహార్సల్ చేయడం.. ధరించే పాత్రను పూర్తిగా అర్థం చేసుకొని, ఆ పాత్రను ఆత్మ విమర్శ దృష్టితో పరిశీలించడం, అనుకొని సమయానికి నాటకం ప్రారంభంచేయటం... అన్నిటి కంటే ముందు క్రమశిక్షణకు మొదటి స్థానాన్ని కల్పించటం.. ఇవన్నీ వెంకటేశ్వర రావు గారిని శిఖరాగ్ర స్థాయికి చేర్చాయి.

నవ్య కళామండలి' నాటక సమాజాన్ని 1948లో ప్రారంభించి, శ్రీ ముద్దుకృష్ణ రచించిన 'టీ కప్పులో తుఫాను' నాటికను అనేకమార్లు ప్రదర్శించారు. అందులో నాయికపాత్ర ధరించిన శ్రీమతి నిర్మల,

ఆ తరువాత సుప్రసిద్ధ సినీ నటిగా పేరు తెచ్చుకున్నారు. 1951లో విజయవాడలో ర.స.న. సమాఖ్య (రసజ్ఞుల, సహృదయుల, నటీనటుల సమాఖ్య)ను స్థాపించి, దేశమంతా తిరుగుతూ, ప్రదర్శనలు ఇస్తూ, సాంఘిక నాటకానికి ఒక ప్రతిపత్తిని, గౌరవాన్ని చేకూర్చారు. ఆ తరువాత ర.స.న. సమాఖ్య శాఖలు కాకినాడ (1959), మద్రాసు (1960), విశాఖపట్టణం (1961) వరకు విస్తరించాయి.

పాత్ర ఏదయినా... ఆ పాత్రలోకి పరకాయ ప్రవేశం చేసి ఆ పాత్రను సజీవంగా ప్రేక్షకుల ముందు సాక్షాత్కరింపజేయడం వెంకటేశ్వరరావు గారికి వెన్నతో పెట్టిన విద్య. 'నా బాబు' నాటికలోని శ్రీనివాసం పాత్రలో అద్వితీయంగా నటించి 'తండ్రి - కొడుకుల' అనుబంధానికి చక్కటి భాష్యం చెప్పారు. ఈ నాటిక చూసిన తరువాతే శ్రీ డి.వి. సుబ్బారావు గారు ఇతనిని 'నటరాజు' అని బిరుదుతో మెచ్చుకొన్నారు.ప్రఖ్య శ్రీరామమూర్తి గారి రచన 'ఫణి' నాటకం... అందులో నటనకు వెంకటేశ్వరరావుగారు తనకు తానే సాటి అనిపించుకొన్నారు.ఇక 'రాగరాగిణి' నాటకానికి వచ్చిన పేరు అంతా, ఇంతా కాదు. స్వయంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు ఆ నాటకాన్ని తిలకించి అద్భుతమని కొనియాడారు.

'నాబాబు' నాటికలో తండ్రి పాత్ర, విశ్వశాంతి నాటకంలో సైనికుడు అమరయ్య పాత్ర, మా ఊరు నాటకంలో బడిపంతులు పాత్ర, కన్యాశుల్కంలో గిరీశం పాత్ర, కీర్తిశేషుల్లో మురారి పాత్ర, కొడుకు పుట్టాల నాటికలో పెద్దయ్య పాత్ర... ఇలా... ఇలా ఎన్నో, ఎన్నెన్నో వైవిధ్యమైన పాత్రలు ధరించి, నటనకు సరికొత్త నిర్వచనాన్ని అందించినవారు వెంకటేశ్వరరావు గారు.

'దొంగ వీరుడు' నాటకంలో 'రామ బ్రహ్మం' పాత్ర కోసమే పుట్టారా! అనిపించే వెంకటేశ్వరరావు గారు 'కప్పలు' నాటకంలో విశ్వాసపాత్రమైన నౌకరు కోసం వేసి... అంత చిన్న పాత్రను ధరించి కూడా 'ఉత్తమ నటుడు' బహుమతి గెల్చుకున్నారు. సాధారణంగా అని నాటకాలలోనూ డైలాగును ఆయుధంగా చేసుకొనే వెంకటేశ్వరరావు గారు, శ్రీ గొల్లపూడి మారుతీరావు గారి చేత వ్రాయించుకొన్న 'రాగరాగిణి' నాటకంలో 'రఘు' పాత్ర ద్వారా మౌనంతో, చూపులతో, భావ వ్యక్తీకరణం ఎలా ఎన్నో డైలాగుల పెట్టుగా చేయవచ్చునో చేసి చూపించారు.

నాటక రంగానికి క్రొత్త,క్రొత్తస్థిరీకరణలు తీసుకురావడం ధ్యేయంగా ఆయన తన నాటకాలను తయారు చేసేవారు. 'బెత్తం మనిషి' - మాటలు లేని నాటిక, కన్యాశుల్కం - 2 1/2 గంటలకు కుదించి సమర్థించిన నాటకం, మహానటుడు - ఆత్మాశ్రయ నాటక ప్రదర్శన...

ఈ విధంగా రంగస్థలం... ఒక ప్రయోగశాలగా మారిపోయింది ఆయనకు. నాటక రంగం పట్ల ఆయనకున్న అంకితభావం అచంచలమైనది. అతని పది నెలల కొడుకు (ప్రథమ సంతానం) చనిపోతే... ఇంటిల్లిపాది రోదిస్తున్న సమయంలో అరగంటలో వస్తానని ఆకాశవాణి (విజయవాడ) కేంద్రం చేరుకొని శ్రీ కొర్రపాటి గంగాధర రావు రచన 'నా బాబు' నాటిక లైవ్ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఆ నాటికలో ఆయన ధరించిన పాత్ర కొడుకు చనిపోతాడు.



ఇంకొకమారు శ్రీ రాఘవ రాసిన 'కనక పుష్యరాగం' నాటక ప్రదర్శనకు న్యూఢిల్లీ బయలు దేరుతున్న సమయంలో, తాను ఎంతో అభిమానించే తన సోదరి మరణవార్త వస్తుంది. దుఃఖాన్ని కొన్ని క్షణాలు దిగమ్రింగుకొని రైలెక్కి న్యూఢిల్లీ చేరి నాటకాన్ని అద్భుతమైన రీతిలో ప్రదర్శింపచేశారు.

1958లో దక్షిణ భారత నటీనట సమాఖ్య స్థాపించి దాని అభివృద్ధికై నిరంతరం పనిచేయటం, భారత రాజధాని న్యూఢిల్లీలో భారీ ఎత్తున బాధ్యతాయుత ప్రదర్శనలివ్వటం వెంకటేశ్వరరావు కృషిని జాతీయ స్థాయిలో అందరూ గుర్తించేటట్లు చేసింది. న్యూఢిల్లీలో ర.స.న. సమాఖ్య తరుపున 'ఆకాశరామన్న, పెళ్లిచూపులు, గుడ్డిలోకం, వెంకన్న కాపురం, రాగరాగిణి, కప్పలు, దొంగవీరుడు, కనకపుష్యరాగం, త్రివేణి, అసురసంధ్య మొదలగు నాటిక, నాటకాలను ప్రదర్శించారు.

నాటక పరిషత్ లో న్యాయ నిర్ణేతగా అతని ఖ్యాతి ఎప్పటికీ చెక్కుచెదరనది. నటీనటుల ప్రావీణ్యానికే మొదటి మార్కుయివ్వడంలో ఆయనెపుడూ రాజీపడలేదు. ఆశ్రితజన పక్షపాతం అనేవి అతనికి యేకోశాన లేవు. అత్యుత్తమ గుణ నిర్ణేతగా నాటకరంగ చరిత్రలో ఆ స్థానం ప్రత్యేకమైనది.

వెంకటేశ్వరరావు గారు పాల్గొన్న అసంఖ్యాక రేడియో నాటిక, నాటకాలు ఆకాశవాణి విజయవాడ, విశాఖపట్టణం కేంద్రాలు సమర్పించాయి. ఆకాశవాణిలో ఆయన పాల్గొన్న ముఖ్యమైన నాటకాలు 'మూడంతస్తుల మేడ, కీర్తిశేషులు, ఆఖరు ప్రేమలేఖ, కన్యాశుల్కం, రాగరాగిణి, నా బాబు,ఓ సీత కథ, తామరపూవు కానుక మొదలైనవి.

చిత్ర సీమ కూడా ఆ మహానటుడ్ని సాదరంగా ఆహ్వానించింది. ఆయన నటించిన తొలి చిత్రం 'ఇద్దరు మిత్రులు'. 1960-61లో ఆత్రేయ దర్శక, నిర్మాతగా వ్యవహరించిన 'వాగ్దానం ' సినిమాలో హీరో తండ్రిగా నటించడమే కాక, ఆ చిత్రానికి సహాయ దర్శకులుగా కూడా పనిచేశారు. ఆయన నటించి చివరి చిత్రం 'కన్నె వయసు'. ఆయన శిష్యరికం చేసి చలన చిత్రసీమకు పరిచయం అయినవారు పొట్టి ప్రసాద్ సి. హెచ్. కృష్ణమూర్తి, చాట్ల శ్రీరాములు, జె.వి. సుబ్బారావు, సాక్షి రంగారావు, కృష్ణచైతన్య, మిశ్రా, ధం. తంబు, వంకాయల,జయశ్రీ, శ్రీమతి వాణిబాల, కె.విజయలక్ష్మి, పావలా శ్యామల మొదలగువారు.

1971లో అతన్ని పరీక్షించిన డాక్టర్లు, నాటకాలు మానేస్తే పదేళ్లు, నాటకాలు వేస్తే రెండేళ్లు బ్రతుకుతావని చెప్పారు. “నాటకాలు వేయకపోతే నేను ఉండి ఏం ప్రయోజనం” అంటూ నాటకాల్ని కొనసాగించారు. మే 12, 1973న సికింద్రాబాద్ లలిత కళా సంస్థ శ్రీ వెంకటేశ్వరరావు గారికి చారిత్రాత్మకమైన సన్మానం చేసిన తరువాత మూడు రోజులకే నటరాజు, రంగస్థల నటసామ్రాట్, నట చతురానన, రంగభాస్కర బిరుదాంకితుడు, 15, మే 1973న తుది శ్వాస వదిలారు.

అయినా తెలుగు నాటక రంగం జీవించినంత కాలం 'నటరాజు' వెంకటేశ్వరరావు గారు బ్రతికేవుంటారు.

-డా|| కె.జి. వేణు
విశాఖపట్నం
చరవాణి : 98480 70094
"కళాదీపిక-రంగస్థల దీపిక"

# భువన కరణం

## బలివాడ కాంతారావు




బలివాడ కాంతారావు (జూలై 3, 1927 - మే 6, 2000) సుప్రసిద్ధ తెలుగు నవలా రచయిత. ఈయన ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాలోని మడపాం అనే గ్రామంలో జన్మించారు. భారత సైన్యంలో వివిధ కేడర్లలో పనిచేశారు. 38 దాకా నవలలు రాశారు. ఇంకా 400 దాకా కథలు, 5 నాటికలు, రేడియో నాటికలు రచించారు ఏ దశలోనూ ప్రమాణాలపై రాజీ పడలేదు. ఆయన గుణగణాలైనటువంటి నిజాయితీ, నిక్కచ్చితనం, జాలి, దయ, కరుణ మొదలైనవి ఆయన రచనల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఆయనకి తెలుగు, ఇంగ్లీషే కాక బెంగాలీ, ఒరియా కూడా వచ్చు] బలివాడ కథలన్నీ 'చదువు-ఆగు-ఆలోచించు-సాగు ' అన్న మిత్రసమ్మితంగా, ఆత్మీయంగా పాఠకులని స్వాగతిస్తాయి, వారి సంస్కారోన్నతికి దోహదం చేస్తూనే ఉంటాయి. అయినప్పటికీ, కాంతారావుగారి కథాశిల్పంలో అత్యంత విలువైన గుణం నిరాడంబరత. కథలో వెల్లడి చేయనక్కరలేని దాన్ని పాఠకులకి వదిలేసి, వెల్లడి చేసినదానికి సంభావ్యతని, ఔచిత్యాన్ని సిద్ధింపచేస్తాయి.

ఈయన రచన దగాపడిన తమ్ముడు నేషనల్ బుక్ ట్రస్ట్ వారు అన్ని భారతీయ భాషలలోకి విడుదల చేసారు.1972లో పుణ్యభూమీ నవలకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది

1986లో వంశధార నవలకు తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారాలు లభించాయి.

సాహిత్యంలో కాంతారావు గారు చేసిన సేవలకు గుర్తింపుగా 1988లో గోపీచంద్ అవార్డు

1993లో ఆంధ్రప్రదేశ్ అభ్యుదయరచయితల సంఘం, గుంటూరు జిలాశాఖ వారిచే అమరజీవి పులుపుల వెంకటశివయ్య సాహితీ సత్కారం[5].

1996లో కళాసాగర్ మద్రాసు వారి విశిష్ట పురస్కారం, రావి శాస్త్రి స్మారక పురస్కారం

1998లో విశాలంధ్ర ప్రచురణాలయం ప్రచురించిన బలివాడ కాంతారావు కథలు కథ సంకలనానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు లభించాయి.

అనేక సాహితీ సంస్థలు పలు సందర్భాలలో వీరిని సత్కరించాయి.బలివాడ కాంతారావు గారి రచనలపై ముగ్గురు సిద్ధాంత వ్యాసాలను రాసి పి.హెచ్.డి. డిగ్రీలు, కొందరు ఎం.పి.ఎల్ డిగ్రీలు సంపాదించారు

సేకరణ.......సాయిబాబా

## డాక్టర్ కల్లేపల్లి లక్ష్మీ నారాయణ



వైజ్ఞానిక, జ్యోతిష శాస్త్రాలలో మన స్నాఘనికి చెందిన ప్రముఖ వ్యక్తి డాక్టర్ కల్లేపల్లి లక్ష్మీ నారాయణ, తన పరిజ్ఞానాన్ని హాబీగా మార్చి, సమాజానికి ముఖ్యంగా శిష్టకరణ సంఘానికి బేషరతుగా సేవ చేస్తారు.

డాక్టర్ కల్లేపల్లి లక్ష్మీ నారాయణ 1944 లో ఆంధ్ర ప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లా బొంతలకొండూరులో పవిత్ర, ఉదాత్త తల్లిదండ్రులు దివంగత శ్రీ వెంకట రమణమ్మ, సింహగిరి దంపతులకు జన్మించారు. .

డాక్టర్ కె.ఎల్.నారాయణ శ్రీకాకుళంలోని మునిసిపల్ హైస్కూల్లో హయ్యర్ సెకండరీ కోర్సు, విజయనగరంలోని ఎం.ఆర్. కళాశాల నుంచి గ్రాడ్యుయేషన్ చదివారు. అతను ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ (అప్లైడ్ ఫిజిక్స్ లో M.Sc టెక్) మరియు భువనేశ్వర్ లోని ఉత్కల్ విశ్వవిద్యాలయం నుండి భౌతిక శాస్త్రంలో పిహెచ్ డి పొందారు.

1977లో డాక్టర్ కల్లేపల్లి లక్ష్మీ నారాయణ భువనేశ్వర్ శాశ్వత నివాసి అయిన సూర్యనారాయణ పాత్రో రాజ్ పాత్రునికుమార్తె రాజ్ పత్రుని బియానా దేవిని వివాహం చేసుకున్నారు. 1980లో డాక్టర్ నారాయణ భువనేశ్వర్ లోని ప్రతిష్టాత్మక రీజనల్ రీసెర్చ్ లేబొరేటరీలో సైంటిస్ట్ గా చేరారు. సైంటిస్ట్ గా ఆయన నేషనల్ అండ్ ఇంటర్నేషనల్ జర్నల్స్ లో పెద్ద సంఖ్యలో పరిశోధనా పత్రాలను ప్రచురించారు. అతను మంచి సంఖ్యలో పేటెంట్లను కూడా దాఖలు చేశారు. వ్యూహాత్మక ప్రాజెక్టులను చేపట్టి అనేక పరిశ్రమలకు తన పరిజ్ఞానాన్ని విడుదల చేశారు. తన రంగంలో ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నఘనత ఉంది.

డాక్టర్ లక్ష్మీ నారాయణ 1987 లో ధ్వని శక్తి ఆధారంగా మెరుగైన ద్రవ ఇంధన బర్నర్ అభివృద్ధి కోసం న్యూఢిల్లీలోని నేషనల్ రీసెర్చ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎన్ ఆర్ డిసి ఆవిష్కరణ అవార్డును అందుకున్నారు. 1989 లో, ధ్వని శక్తిని ఉపయోగించి మెరుగైన ద్రవ ఇంధన బర్నర్ అభివృద్ధి ద్వారా శక్తి పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మక శ్రీ హరి ఓం ఆశ్రమం ప్రేరిత్ ఎస్.ఎస్. భట్నాగర్ రీసెర్చ్ ఎండోమెంట్ అవార్డును అందుకున్నారు.

డాక్టర్ కల్లేపల్లి కి జ్యోతిష్యంలో ఆసక్తి ఉంది, ఇది 1970 నుండి వంశపారపర్యంగా, దైవిక బహుమతిగా పొందారు. 1986-87లో కెపిఎస్ఎఆర్ఐ స్టెల్లర్ జ్యోతిష్య పరిశోధనా సంస్థ నుండి సర్టిఫికేట్ లభించింది. ఆయన "జ్యోతి విశరాత్" అవార్డు గ్రహీత కూడా.

సమాజానికి ఆయన ఇచ్చిన సందేశం: మన సంఘం —బేషరతుగా సంఘాన్ని సేవ.

వాణిజ్య ప్రకటనలు






# మన సంపదలు

## శ్రీ రామ ధర్మాసనం



దబ్బిరు రమా సత్యా దేవి కలకత్తా, పశ్చిమ బెంగాల్. (విశ్రాంత రైల్వే ఉద్యోగి దుర్గాపూర్, పశ్చిమ బెంగాల్ నుండి)

చైత్ర మాస సుద్ధ నవమి నాడు పునర్వసు నక్షత్రమున శ్రీరామ జననం జరిగింది. జగతికి పరమానందం కలిగింది.

ఆదర్శ పురుషుడు రాముడు ధర్మ నిరతుడు, పితృవాఖ్య పరిపాలకుడు, ధర్మం కోసం సర్వ సుఖాలు త్యాగం చేసాడు,

తల్లి తండ్రులు పట్ల తనయులు నడవడిక, సోదరుల పట్ల వాత్సల్యం ధర్మపత్నీ యడ ప్రేమ అనురాగలు, భర్తగా తన కర్తవ్య నిర్వహణ, ప్రజల పట్ల శాంతి భద్రతలు కాపాడి సుఖ సౌఖ్యాలు అందించి రాజ్య పాలన విధానం, దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కొరకై జన్మ సార్ధకత పొందాడు. శ్రీరాముడు తాను ఆచరించి చూపించాడు. ముందు యుగంబు వారు తనని ఆదర్శంగా తీసుకొని ధర్మాసనాన్ని రక్షించి ధర్మ నిరతులై ప్రవర్తించాలని ధర్మ దేవత నాలుగు పదాలతో నడవాలని బోధించి అందరికి ఆదర్శంగా నిలిచిన సంపూర్ణ పురుషోత్తముడు శ్రీరామ చంద్రుడు. అందువలననే ఈనాడు మనమందరం శ్రీరామ నవమి వసంతోత్సవంగా జరువు కొంటున్నాం.అతనిని ఆదర్శంగా చేసుకొని యుగ యుగాలుగా మానవులు తరించాలని రాసిన కథే రామాయణం. శ్రీ వాల్మీకి మహర్షికి మనమందరం తెలుపుకోవాలి ధన్యవాదాలు.

శ్రీ తులసీదాసుగారు రచించిన "శ్రీరామాచరిత మానస"హిందీ భాషలో రచించారు.

శ్రీ భక్తరామదాసు గారు రచించిన పద్యాలు కావ్యాలు జగతికి ఆరని జ్యోతులుగా వెలుగుతున్నాయి.

"దాసరధికారుణపయోనిధి" అన్న ఒక్క పదం చాలు మన్నులో చింతలు మటుమాయమవడానికి "రామా"అన్న రెండు అక్షరాలు పాపాన్ని హరించి మనశ్శాంతిని ఇస్తాయి. ఎటువంటి క్లిష్టపరిస్థితిలోనైనా సులువుగా పలకగల మంత్రం తారకమంత్రం "శ్రీరామ రామ రామైతి, రమె రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం" అని మూడు సార్లు అనుకుంటే చాలు, విష్ణు సహస్రనామం చదివినంత ఫలం వస్తుంది, ఎంతో మహిమాన్వితమైన రామచరితం ఆనంద భరితం. దుఃఖ సాగరములను దాటించే నావ. ఎంత రోగిష్టి అయినా మాట పలుక లేని వారు అయినా సులువుగా పలుకగల నామం రామ పదం.రాముడు పుణ్య పురుషుడు, ఆదర్శ పురుషుడు,ధర్మ నిరతుడు, అయోధ్య నగరానికి అధిపతి.శ్రీరామ పట్టాభిషేకం పుణ్య ఫల దాయకం.ప్రతి ఇంటా ఉండ వలిసిన ముఖ్య గ్రంధం "రామాయణం". రామాయణం అనే గ్రంధం ప్రతి ఇంటా పూజించబడదగ్గ కావ్యము. రమాయణం చదువుతున్న భక్తుల్లారా శ్రీరామ చరణం మాకు శరణం అని శ్రీరామ నవమి సందర్భంగా అందరికి అందిస్తున్న ఈ నాలుగు పదాలు మనశ్శాంతిని ఆరోగ్యాన్ని ఇస్తాయి అని ఆశిస్తూ.....

ఓం శాంతి శాంతి శాంతిః...

అందరికి మంగళం అవుగాక

## సన్యాసప్పన్న గారికి నమస్సుమాంజలి



ఆంధ్ర భాషా విశారద, భాగవతార్, కవిభూషణ్, స్వర్గీయ బగ్గాం సన్యాసప్పన్న వారి విగ్రహావిష్కరణ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా వారికి ఇదే మా వినమ్ర నమస్సుమాంజలి. విజయనగరం జిల్లా, గంట్యాడ మండలం వసాది గ్రామ వాస్తవ్యులు, శ్రీ ఆదిభట్ల నారాయణదాసు వారి అనుంగు శిష్యులు, హరికథా రచయిత మరియు కథకులు, శకుంతలా రామాయణ గ్రంధకర్త, పలు సంస్కృత, అచ్చ తెనుగు రచనలు చేసిన కవి, ఉపాధ్యాయులు, ఆయుర్వేద వైద్యులు అయిన శ్రీ బగ్గాం సన్యాసప్పన్న గారు మా తల్లిగారి తండ్రి గారు (తాతగారు). జననం 02 -08-1915, శివసాయుజ్యం 17-12-1979. వారికి మా హృదయపూర్వక ప్రణామములు.

*- మానాపురం సురేంద్ర,*

*యస్ జి టి ఉపాధ్యాయులు, యమ్ పి యు పి స్కూలు, సబ్బవరం.*

## బ్రహ్మణ్



గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లెస్లీ టెంపుల్ థరెస్టన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.

బ్రహ్మణ్ గురించి ఉపనిషత్తులలో విస్తృతంగా వ్రాయబడింది. బ్రహ్మణ్ గురించి చాలా ప్రశ్నలకు కేనా ఉపనిషత్తులో సమాధానం ఇవ్వబడింది. మనస్సు ఎవరి ఆజ్ఞ ద్వారా పనిచేస్తుంది? ఎవరి సంకల్పం ద్వారా జీవిత శ్వాస తిరుగుతుంది. మనిషి వాక్కుకి మూలము ఎవరు? ఏ విజ్ఞానము ఇంద్రియాలని నడిపిస్తుంది? ఏ ప్రసంగము దేన్ని చెప్పలేదో, కానీ ప్రసంగముని ప్రవహించేలా చేస్తున్నది ఏదో అది మాత్రమే బ్రహ్మణ్ అని కేనా ఉపనిషత్తులో చెప్పబడినది. మనస్సు చేత గ్రహించశక్యం కానిది, దేని చేత మనస్సు సంకల్ప వికల్పములకు గురి అగునో అది బ్రహ్మణ్ అని చెప్పబడినది. కనులు చూడజాలనిది, కానీ దృష్టిని చూచేది. అది మాత్రమే బ్రహ్మణ్. బ్రహ్మణ్ కు ఆది అంతము లేవు. ఇది అన్ని వ్యక్తీకరణలలో ఉంది. కానీ అది వ్యక్తీకరించబడనిది. ఇది అన్ని వ్యక్తీకరణలకు కారణము మరియు మూలము. సులభంగా చదవడానికి అనుకూలముగా యోగులు మరియు మాస్టర్స్ ఉపనిషత్తులు మరియు వేదాలుని అనువదించి అర్ధవంతమైన వర్ణనలను జోడించి వేర్వేరు విస్తృతమైన గ్రంథాలను వ్రాశారు. ఆత్మబోధ, మరియు వివేక చూడమణి శంకరాచార్యులచే రచించబడిన అటువంటి గ్రంథములు.

ఒక ఆధ్యాత్మిక అన్వేషకుడుకి తన యొక్క నిజమైన సారాన్ని గుర్తించమని సలహా ఇవ్వబడినది. ఇది నిర్వాణం శతకంలో ప్రతికూల మార్గంలో వివరించబడింది. తన శరీరం, ఇంద్రియాలు, బుద్ధి లేదా చిత్తముతో తనని స్వయంగా గుర్తించరాదు. అతను తన నిజమైన ఆత్మని తెలుసుకోవాలి. తన శరీరం మరియు మనస్సు తాత్కాలికమైనవి మరియు జీవిత కాలం ముగియడంతో పడిపోతాయనే ఈ వాస్తవాన్ని గ్రహించడం ఆధ్యాత్మిక అన్వేషకు అవసరం. శరీరం మరియు మనస్సు యొక్క ఈ మూలకాల నుండి అతను భిన్నంగా ఉన్నాడని తెలుసుకున్నవాడు, అన్ని కర్మల నుండి విముక్తి పొందుతాడు, మరియు మోక్షానికి చేరుకోగలడు. కర్మను ప్రక్షాళన చేయడానికి మరియు ఆత్మ సాక్షాత్కారానికి చేరుకోవడానికి యోగా వేగవంతమైన మార్గం. తరువాయి శీర్షికలలో ఈ పద్ధతులు చర్చించబడును.

## కరణం భాష

మనలో కొంతమంది అది ఎప్పుడూ వినలేదు. కొంతమంది కి ఆ భాషలో మన పెద్దవాళ్ళు మాట్లాడే చిన్ననాటి తీపి జ్ఞాపకాలు ఉన్నాయ్. మనలో చాలా కొద్ది మంది దాన్ని నేర్చుకుని, నేటికీ ఉపయోగించడానికి ప్రయత్నిస్తున్నారు.

అంతరించిపోతున్న ఒకప్పటి మన కరణాల వ్యావహారిక బాష యొక్క కొన్ని సరళమైన పదాలు, పదబంధాలను లేఖ ఇక్కడ మీకు అందిస్తున్నది, ఆస్వాదిస్తారని ఆశిస్తున్నాము.

| కరణం భాష | తెలుగు అనువాదం |
|---|---|
| 1. మీ జావుంచు | నేను వెళతాను. |
| 2. కేతి అసోసి | ఎవరో వస్తున్నారు. |
| 3. తీ జావోసునా? | నువ్వు వెళ్తావా? |
| 4. సోబె మాస్కునీ పిందినీసి | అందరూ మాస్క్ లు ధరించాలి. |
| 5. పైటి తిన్నెకా కోటాకు నీ జైనీసి | పని ఉంటేనే ఎక్కడికైనా వెళ్లాలి. |
| 6. తూటో పానీ పీనీసి | వేడి నీళ్లు తాగాలి. |
| 7. కషాయం బూతా పీనీసి | కషాయం ఎక్కువ తాగాలి. |
| 8. ఘోరో భీతేరే కా తవ్వే | ఇంట్లోనే ఉండండి. |
| 9. ఘోరే యోగ ప్రణామయం తా కోరినే భోలోరో | ఇంట్లో యోగా ప్రాణమయం చేయడం మంచిది. |
| 10. సోబె భోలో రో తిన్నీసి | అందరూ బాగుండాలి. |
| 11. దూతా సోభేనికీ భోలోరో దెక్కినీసి | భగవంతుడు అందరినీ బాగా చూడాలి. |

# ఐక్యవేదిక విశేషాలు

## కార్యకలాపాల వార్తలు

గత నెలలో వెబ్ సైట్ మరియు వివాహ వేదిక ప్రారంభించిన తరువాత, ఈ నెల ఐక్యవేదిక కార్యకలాపాల్లో నూతన ఉత్సాహం వచ్చింది. మన సంఘ సభ్యులు మరింతగా ఆన్లైన్ లో పాల్గొనడం కనిపిస్తోంది. మాకు వచ్చిన వ్యాఖ్యలు, అభిప్రాయాలు మరియు ప్రశ్నల తో ఉక్కిరి బిక్కిరి అవుతున్నాము. ఫేస్ బుక్ యొక్క సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో కూడా మేము గణనీయమైన ట్రాఫిక్ ను చూస్తున్నాము.

మా వారపు సమావేశాలు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్ గఢ్, కర్ణాటక మరియు తమిళనాడు నుండి సభ్యుల హాహారుతో, సందడిగా జరిగాయి. మే నెలలో ప్రతి శనివారం సభ్యులు వేర్వేరు విషయాలను తీసుకొని ఉత్సాహంగా చర్చించారు.

యూత్ గ్రూపు కు ఒక వేదికను అందించడం నుండి దిగ్గజాలతో సంభాషించడం, యువకుల కోసం 'మీ కెరీర్ మార్గాన్ని నిర్మించుకోండి' అనే సెషన్ వరకు, మహమ్మారి సమయంలో సంఘాలు మరియు సమూహాలు చేసిన మంచి పనిని ప్రదర్శించడం వరకు, అన్ని సిష్టాకరణం సంఘాల మధ్య ఐక్యతను ఎలా నిర్మించాలో మేధోమథనం చేయడం వరకు, మా వీక్లీ సమావేశాలు ప్రతి ఒక్కరినీ ఒకచోట చేర్చే సమగ్రమైన వేదికగా, ఐక్యవేదిక పేరును సార్ధకం చేస్తున్నాయి.

## అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org

https://skiv.online/VivahaVedika

https://www.facebook.com/sistakaranam.community

https://www.instagram.com/sistakaranamikyavedika/

https://www.youtube.com/channel/UC7k8ebZmWxbBxj3m69x4OVQ

## ఐక్యవేదిక / లేఖ జట్టు



**నరేష్ దశిమంత్రి**
కోర్ డిజిటల్ టీమ్ సభ్యులు
లేఖ - ముఖ్య కరస్పాండెంట్
వివాహ వేదిక - ప్రాథమిక ప్రతినిధి
96405 67625



**బాల గంగాధర్ మంత్రి**
ఐక్యవేదిక కోర్ టీం సభ్యులు
లేఖ - ప. బెంగాల్ కరస్పాండెంట్
90467 86101



**అనంత ప్రసాద్ డొంకాడ**
లేఖ - ఉప సంపాదకులు
99634 36716
globalsistakaranam@rediffmail.com



**నరసింహారావు మంత్రి**
కోర్ డిజిటల్ టీమ్ సభ్యులు
లేఖ - ముఖ్య కరస్పాండెంట్
నైపుణ్యాలు/వ్యవస్థాపకత్వం - ప్రాథమిక ప్రతినిధి
87127 15448



**మహేశ్వర్ నాగుమంత్రి**
ఐక్యవేదిక కోర్ టీం సభ్యులు
లేఖ - ఛత్తీస్ గఢ్ కరస్పాండెంట్
98930 31580



**డబ్బీరు చంద్రమౌళి పట్నాయక్**
లేఖ - ఉప సంపాదకులు
70139 42649
chandramouli2778@gmail.com



**రవి కరకవలస**
కోర్ డిజిటల్ టీమ్ సభ్యులు
లేఖ - సహ సంపాదకులు
సభ్యుల డేటా - ప్రాథమిక ప్రతినిధి
96522 33372, GE.Kravi@gmail.com



**శ్రీనివాస లుంబూరు**
ఐక్యవేదిక కోర్ టీం సభ్యులు
లేఖ - ఛత్తీస్ గఢ్ కరస్పాండెంట్
78694 79400



**అవిలాల శ్రీధర్**
లేఖ - ఉప సంపాదకులు & ఆంధ్ర ప్రదేశ్ కరస్పాండెంట్
70757 35811



**సురేష్ డబ్బీరు**
కోర్ డిజిటల్ టీమ్ సభ్యులు
ఆన్ లైన్ సమావేశాలు - ముఖ్య సమన్వయకర్త
96749 74097, d.suresh.k@gmail.com



**సత్యనారాయణ మూర్తి పి.**
లేఖ - ఆంధ్ర ప్రదేశ్/తెలంగాణ కరస్పాండెంట్
95058 13468



**సదాశివుని లక్ష్మణ రావు**
లేఖ - గౌరవ సంపాదకులు
92477 83307



**చంద్రబాబు జేవీ**
కోర్ డిజిటల్ టీమ్ సభ్యులు
లేఖ - సహ సంపాదకులు
80748 00939,
jvcbabu@gmail.com



**భరత్ వికాస్**
ఐక్యవేదిక కోర్ టీం సభ్యులు
సోషల్ మీడియా/వెబ్ సైట్ - కంటెంట్ సమన్వయకర్త
82976 71717



**రమాకాంత్ ఉరిటి**
లేఖ - డిజైనర్
70131 07433



**నరహరినాథ్ శేఖరమంత్రి**
కోర్ డిజిటల్ టీమ్ సభ్యులు
లేఖ - ముఖ్య సంపాదకులు & ప్రచురణ కర్త
వెబ్ సైట్/సోషల్ మీడియా - ప్రాథమిక ప్రతినిధి
98814 03533, naraharinath@hotmail.com



**అంపాలం రాజేష్ కుమార్**
సోషల్ మీడియా/వెబ్ సైట్ - కంటెంట్ సమన్వయకర్త
95058 13468

# లేఖ పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టిభావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం. మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరువున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్ధన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.